


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


## అనంతలో ఘోర ప్రమాదం



అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న వ్యాన్

23 మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం


ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 215 | సోమవారం 10- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

గిరిజన మహిళలతో కలిసి ధింసా నృత్యం, డప్పు కొట్టి అలరించిన సీఎం

దేశానికి ఉన్నట్టే ప్రతి పౌరుడికీ వ్యక్తిగత విజన్ ఉండాలని పిలుపు

2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే తన సంకల్పమని స్పష్టం చేసిన చంద్రబాబు

నిబద్ధతతో పనిచేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్ఘాటన 2లో



# ఆదివాసీలతో కలిసి డప్పు కొట్టిన చంద్రబాబు..

## ఉత్సాహంగా ధింసా స్టెప్పులేసిన సీఎం

# హౌసింగ్‌లో ఆగని దందా!

ఉద్యోగుల పునర్నియామక ప్రక్రియలో వసూళ్ల పర్వం

రిటైరైన ఏఈలు రూ.50వేలు, డీఈలు రూ.లక్ష చెల్లిస్తేనే రీపోస్టింగ్

ఈఈలు, ఎస్ఈలు, జీఎంలు 2 లక్షల నుంచి 5 లక్షలు కట్టాల్సిందే

డబ్బు వసూళ్లకు జిల్లాల వారీగా కమిటీల నియామకం

రూ.కోట్లు దండుకోవడానికి కీలక అధికారి పక్కా స్కెచ్ 2లో



## హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?




- హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం
- ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 మిగతా2లో

## కేటీఆర్ పాదయాత్రకు రంగం సిద్ధం

# గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం..!



తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర ఉత్కంఠభరిత వాతావరణం నెలకొనే సూచనలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారత్ రాష్ట్ర సమితి పార్టీని మరి ంత దూకుడుగా ముందుకు నడిపించేందు కు, క్షేత్రస్థాయి కార్యకర్తలలో నూతనో త్సాహం నింపేందుకు ఆ పార్టీ కార్యని ర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల శాసనస భ్యులు కల్వకుంట్ల తారక రామారావు ప్రజాక్షేత్రం లోకి దిగుతు న్నారు. ఇందు లో భాగంగా త్వరలోనే ఆయన రాష్ట్రవ్యా ప్తంగా పాద యాత్ర చేపట్టేందుకు సన్నా హాలు చేస్తున్న ట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుత రాజకీయ పరిణా మాలు, ప్రజా సమస్య లు మరియు ప్రభుత్వ విధానాలపై నేరుగా ప్రజల్లోకి వెళ్లి చైతన్యం తెచ్చేందుకు ఈ పాద యాత్ర అత్యంత కీలక వేదికగా మారనుందని మిగతా2లో



## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- 'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం

చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందిం చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షి కోత్సవం సందర్భ ంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధు లకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసా హసాలు, త్యాగాలు రాబోయే తరాల కు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేత లను, సమరయోధు లను స్మరిం చుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాం ధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారం భమైన మిగతా2లో

## వైసీపీవి రాజకీయ డ్రామాలు

టీడీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ఎండగట్టాలి: అచ్చెన్న



2లో

## కాన్వాయ్ ఆపి.. ప్రకాశం బ్యారేజీని పరిశీలించిన సీఎం చంద్రబాబు

విజయవాడలో ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు

తిరిగి ఉండవల్లి వెళుతూ ప్రకాశం బ్యారేజి వద్ద ఆగిన వైనం

డెల్టా ఆయకట్టుకు 7,158 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్న అధికారులు

పట్టిసీమ జలాలతో కృష్ణా డెల్టాకు నీటి కొరత తీరిందన్న ముఖ్యమంత్రి



2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (ఆగస్టు 9) విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. విజయవాడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని, తిరిగి ఉండవల్లిలోని తన నివాసానికి

## వైఎస్ హయాంలోనే డీఎస్సీలో అక్రమాలు

అవినాశ్‌రెడ్డి సమీప బంధువుకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం

జగన్ అసెంబ్లీలో చర్చకు రావాలి: ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి 2లో



నంది పత్రిక
సోమవారం 10 - 08 -2026

# వైఎస్ హయాంలోనే డీఎస్సీలో అక్రమాలు

కూటమి ప్రభుత్వం నియమ, నిబద్ధతలతో నిర్వహించిన డీఎస్సీ నియామకాలను తప్పు పడుతున్న మాజీ సీఎంజగన్ ఆ అంశంపై అసెంబ్లీలో చర్చకు రావాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. కడప జిల్లా పులివెందులలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగ యువత ఎంతో కష్టపడి డీఎస్సీలో మెరిట్ సాధించి ఉద్యోగాలు సంపాదిస్తే వారిని వైసీపీ నాయకులు తప్పు పడుతున్నారన్నారు. జిల్లాలో ఎంపీ అవినాశ్‌రెడ్డి సమీప బంధువైన ఓ మహిళ డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందారని తెలిపారు. మహిళ కాబట్టి తాను పేరు చెప్పడం లేదని, పేరు చెప్పమంటే చెప్పడానికి కూడా సిద్ధమని చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలో సచివాలయ ఉద్యోగుల నియామకాల్లో 2300 మంది స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందారని, వారిలో చాలా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లతో కూడా ఉద్యోగాలు పొందారని తెలిపారు. 2006లో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో కడప జిల్లాలో డీఎస్సీ పరీక్ష విధానం ఎలా సాగిందో అందరికీ తెలుసని, పరీక్ష పత్రాలను(ఓఎంఆర్) హైదరాబాద్ తరలించే సమయంలో కర్నూలు వద్ద ఆపేసి ఓఎంఆర్ షీట్లను మార్చేశారని, ఆ వ్యవహారం సాగించింది వైఎస్ రక్తసంబంధీకులేనని చెప్పారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో గ్రూప్-1 నియామకాల తీరుపై కోర్టు చీవాట్లు పెట్టిన విషయం అందరికీ తెలుసన్నారు. పరీక్ష పత్రాలను ఒక హోటల్‌కు తరలించి తాడేపల్లె ప్యాలెసలో ఉన్న వారితో ఇష్టమొచ్చినట్లుగా నాడు మార్కులు ఇచ్చారని ఆరోపించారు. ఈ రెండు కారణాలతో జగన్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇద్దరూ రాజీనామా చేసి ఉండాలని స్పష్టం చేశారు.

# అనంతలో ఘోర ప్రమాదం

ఇరుకు వంతెనపై వ్యాన్‌ను ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో 23 మంది ప్రయాణికులు గాయపడ్డారు. అనంతపురం జిల్లా పామిడి మండలం పొగరూరు గ్రామ సమీపాన 44వ జాతీయ రహదారి నీలూరు బ్రిడ్జిపై ఆదివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రెండు వాహనాలూ బ్రిడ్జిపై నుంచి కింద వంకలోకి పడిపోయాయి. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పామిడి సీఐ శివశంకర్ నాయక్ కథనం మేరకు.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు జిమ్ పరికరాల లోడుతో వ్యాన్ బయల్దేరింది. 35మంది ప్రయాణికులతో 'నవంబర్ ట్రావెల్స్' బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయల్దేరింది. పొగరూరు గ్రామ సమీపాన నీలూరు బ్రిడ్జి వద్దకు రాగానే ముందు వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో డ్రైవర్ ఒక్కసారిగా కుడివైపు వచ్చాడు. అదే సమయంలో వ్యాన్‌ను ఓవర్‌టేక్ చేస్తున్న ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో వంతెన గోడను ఢీకొట్టి కింద వంకలోకి రెండు వాహనాలూ పడిపోయాయి. బస్సులోని 23 మంది గాయపడ్డారు. వీరిలో హైదరాబాద్‌కు చెందిన హుస్సేన్‌బాషా, వేణుగోపాలరావు పరిస్థితి విషమంగా ఉంది. బస్సు డ్రైవర్ మహమ్మద్ అజీజ్‌కు కాలు విరిగింది. వీరిని తొలుత అనంతపురంలోని సర్వజన ఆస్పత్రికి, తర్వాత బెంగళూరుకు తరలించారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన వెంటనే వ్యాన్ డ్రైవర్ పరారైనట్లు సీఐ తెలిపారు.

# మహిళా ఎస్ఐ ప్రవల్లికతో దురుసు ప్రవర్తన.. వైసీపీ నేత చింతాడకు రిమాండ్

### రవికుమార్‌ను జైలుకు తరలించిన పోలీసులు

### జగన్ పర్యటనలో బందోబస్తు విధుల్లో ఉన్న ఎస్సైపై దాడి కేసులో అరెస్ట్

### ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 14 మందికి రిమాండ్



బందోబస్తు విధుల్లో ఉన్న మహిళా ఎస్సై పట్ల అనుచితంగా ప్రవర్తించిన కేసులో ఆమదాలవలస వైసీపీ ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్‌కు శ్రీకాకుళం జిల్లా కోర్టు రిమాండ్ విధించింది. ఆయనతో పాటు మరో ఇద్దరిని కూడా అరెస్ట్ చేసిన పోలీసులు, కోర్టు ఆదేశాల మేరకు వారిని అంపోలు జైలుకు తరలించారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బందోబస్తు విధుల్లో ఉన్న బూర్జ మహిళా ఎస్సై ప్రవల్లికతో చింతాడ రవికుమార్‌తో పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించారు. విధి నిర్వహణకు ఆటంకం కలిగించడంతో పాటు ఎస్సై పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా చింతాడ రవికుమార్‌తో పాటు మరికొందరిని అరెస్ట్ చేశారు. తాజాగా ఆయనను, మరో ఇద్దరిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 14 మంది నిందితులకు కోర్టు రిమాండ్ విధించినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఓల్డ్ మాంక్.. భారత ఫేవరెట్ రమ్ బ్రాండ్ కు గడ్డుకాలం!

భారతదేశంలో దశాబ్దాలుగా అత్యంత ప్రజాదరణ పొందిన డార్క్ రమ్ బ్రాండ్ 'ఓల్డ్ మాంక్' తీవ్ర వివాదంలో చిక్కుకుంది. నాణ్యతా ప్రమాణాల ఉల్లంఘన, లేబుళ్లపై తప్పుదారి పట్టించే సమాచారం వంటి కారణాలతో ఈ బ్రాండ్‌కు చెందిన కొన్ని వేరియంట్ల అమ్మకాలను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఖీూూా×) నిషేధించింది. ఈ వార్త ఓల్డ్ మంక్ అభిమానులకు, మద్యం రంగ నిపుణులకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది.

మహారాష్ట్రలోని ఒక డిస్టిలరీలో తయారైన ఓల్డ్ మాంక్ మూడు వేరియంట్లలో అనుమతి లేని కృత్రిమ ఫ్లేవర్లను గుర్తించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తన నివేదికలో పేర్కొంది. సహజసిద్ధమైన రుచి, వాసనను అనుకరించేలా వీటిని వాడటం వినియోగదారులను మోసం

# ఆదివాసీలతో కలిసి డప్పు కొట్టిన చంద్రబాబు.. ఉత్సాహంగా ధింసా స్టెప్పులేసిన సీఎం

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వారితో మమేకమయ్యారు. డప్పు వాయిస్తూ, ధింసా నృత్యకారులతో కలిసి అడుగులు వేస్తూ అందరినీ ఉత్సాహపరిచారు. ఆదివారం విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రబాబుకు గిరిజన మహిళలు, మంత్రి సంధ్యారాణి, ఇతర నేతలు ఘనస్వాగతం పలికారు. సంప్రదాయ ధింసా నృత్యం, డప్పు వాయిద్యాల నడుమ సీఎం వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా డప్పు చేతబట్టి వాయించి సభలో కొత్త ఉత్తేజం నింపారు. అంతకుముందు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ప్రతి పౌరుడూ దేశం, రాష్ట్రం, గ్రామం, కుటుంబం కోసం ఓ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సంప్రదాయాలను కాపాడుతున్న గిరిజనులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని కొనియాడారు. సామాన్య ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి స్థాయికి ఎదగడమే దీనికి నిదర్శనమని గుర్తుచేశారు. "మన సంకల్పమే మనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చి ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. అబ్దుల్ కలాం, ఎన్టీఆర్, ప్రధాని మోదీ వంటి ఎందరో సామాన్యులే సంకల్ప బలంతో అసాధారణ విజయాలు సాధించారు" అని చంద్రబాబు అన్నారు. "నేను, నా దేశం, నా రాష్ట్రం అనే భావనతో ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలనేది నా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఒక రైతు పంట పండించినా, ఒక విద్యార్థి బాగా చదివినా, ఉద్యోగి నిబద్ధతతో పనిచేసినా అదంతా దేశ నిర్మాణంలో భాగమేనని ఆయన వివరించారు. "వ్యక్తిగతంగా విజయం సాధించడం కూడా దేశ నిర్మాణంలో భాగమే. పనిచేసే ప్రతి వ్యక్తీ సమాజానికి ఆస్తి. అందరి గెలుపే దేశం గెలుపు" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' దార్శనికతకు అనుగుణంగా, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విజన్‌తో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# హౌసింగ్‌లో ఆగని దందా!

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్‌లో అక్రమ వసూళ్ల దందా కొనసాగుతూనే ఉంది. ఉద్యోగుల పునర్నియామక (రీ-ఇండక్షన్) ప్రక్రియలో ఓ కీలక అధికారి వసూళ్ల దందాకు తెర లేపారు. ఏఈల నుంచి ఎస్ఈల వరకు రీ పోస్టింగ్‌లు ఇవ్వడానికి క్యాడర్ల వారీగా 'రేట్లు' నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 300మందికి పైగా ఇంజనీర్లు, ఉద్యోగుల నుంచి రూ.కోట్లు దండుకోవడానికి పక్కా ప్రణాళిక వేశారని హౌసింగ్ వర్గాలే చెబుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, సొసైటీలు, సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర క్యాబినెట్ గతనెలలో నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జనరల్ సర్వీస్ రూల్స్‌ను సవరిస్తూ గృహ నిర్మాణ శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ గతనెల 27న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. దాంతో జిల్లాల్లో రెగ్యులర్ (ఏఈ, డీఈ, మేనేజర్ స్థాయి) ఉద్యోగుల పునర్నియామకాలకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల హౌసింగ్ హెడ్‌లను ఆదేశిస్తూ జూలై 30న హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల్లో 60 ఏళ్లకు పదవీ విరమణ చేసినా.. పునర్నియామకానికి అర్హులైన 310 మంది ఉద్యోగుల నుంచి అంగీకార లేఖలు తీసుకున్నారు. ఇక ఈఈలు, ఎస్ఈలు, జనరల్ మేనేజర్ స్థాయి అధికారుల పునర్నియామకానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అంతా సాఫీగా జరిగిపోతున్న సమయంలో కీలక అధికారి రంగంలోకి దిగారు. రిటైరైన ఉద్యోగుల క్యాడర్‌ను బట్టి రేట్లు నిర్ణయించారు. వారినుంచి వసూళ్లకు జిల్లాల వారీగా కమిటీలను కూడా నియమించారు. దీంతో పునర్నినియామక ప్రక్రియ వివాదాస్పదమవుతోందని ఉద్యోగులు వాపోతున్నారు.

### అక్రమార్కులకు అందలమా?

### 22 మందిపై 'ఆర్టికల్ ఆఫ్ చార్జెస్' పెండింగ్‌లో..

### అయినా ఉద్యోగాల్లో పునర్నియామకానికి సిద్ధం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో... ముఖ్యంగా ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లతో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు కుమ్మక్కై రూ.వేల కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగాలున్నాయి. దీనిపై కూటమి ప్రభు త్వం ఆదేశాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ చేపట్టింది. ఇళ్ల నిర్మాణంలో భారీఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని, కాంట్రాక్టర్లతో పాటు హౌసింగ్ ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయిలో ఉద్యోగులు సాగించిన అక్రమాల నిగ్గు తేల్చింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. విజిలెన్స్ గుర్తించిన ఏఈలు, డీఈలు, డీఈఈలు, ఈఈలు, డీహెచ్‌హెచ్‌లతో పాటు పదవీ విరమణ చేసిన అధికారులకు కూడా హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గత ఫిబ్రవరిలో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారు ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరం గా లేకపోవడంతో.. అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 112 మందిపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ (ఆర్టికల్ ఆఫ్ చార్జెస్) ప్రభుత్వం గతనెల 14న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా.. వారిలో రిటైరైన ఉద్యోగులను మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి అవకాశం కల్పించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు విల్లింగ్ లెటర్లు ఇచ్చిన 310 మంది రిటైర్డ్ ఉద్యోగుల్లో 'ఆర్టికల్ ఆఫ్ చార్జెస్' పెండింగ్‌లో ఉన్న 22మంది కూడా ఉండటంపై హౌసింగ్ వర్గాలే ప్రశ్నిస్తున్నాయి. అవినీతికి పాల్పడినవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. వారిని మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకోవడం ఏవు టని పలువురు ప్రశ్నిస్తున్నారు. 62ఏళ్లు దాటిన రిటైర్డ్ ఉద్యోగులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయనే కారణంతో వారికి పదవీ విరమణ ప్రయోజనాలను ఆపేశారు. పెండింగ్‌లో ఉన్న 'ఆర్టికల్ ఆఫ్ చార్జ్‌స'ను మినహాయించి 62ఏళ్ల లోపు ఉన్నవారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు అనుమతించినట్టుగానే... తమకు కూడా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. **ముడుపులు చెల్లిస్తేనే రీ పోస్టింగ్!** హౌసింగ్ కార్పొరేషన్‌లో 60ఏళ్లకు పదవీ విరమణ చేసినా.. 62సంవత్సరాల వరకు విధుల్లో కొనసాగే అవకాశం ఉన్న ఉద్యోగులందరికీ ఇప్పటికే పునర్నియామక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. అయితే ఆ ప్రక్రియ అర్ధంతరంగా నిలిచిపోయింది. రీ-ఇండక్షన్‌కు అర్హులైన ఉద్యోగులు తాము నిర్ణయించిన రేట్ల ప్రకారం.. జిల్లాల్లో పనిచేసే ఏఈ రూ.50వేలు, డీఈ రూ.లక్ష చొప్పున, ఈఈల నుంచి ఎస్ఈలు, జనరల్ మేనేజర్ల స్థాయి వారైతే రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు ముడుపులు చెల్లిస్తేనే రీపోస్టింగ్ ఆర్డర్లు వస్తాయని సదరు కీలక అధికారి స్పష్టం చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం తమకు హక్కుగా రావాల్సిన పునర్నియామక ఉత్తర్వుల కోసం రూ.లక్షలు చెల్లించాలనడం సమంజసం కాదని ఉద్యోగులు వాపోతున్నారు. తమ పునర్నియామక ఉత్తర్వుల కోసం కొంతమంది రాజకీయంగా పైరవీలకు దిగడంతో అక్రమ వసూళ్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

# కమలంలో కాక్రోచ్ కలవరం!

జాతీయ రాజకీయాలలో బాహుబలిగా ఎదిగి, 2029 ఎన్నికల్లో కూడా మెజారిటీ సాధించి నాలుగో పర్యాయం ప్రధానమంత్రిగా కొనసాగాలని తలపోస్తున్న నరేంద్ర మోదీ ప్రభ మసకబారుతోందా? గతంలో రైతులు నెలల తరబడి ఢిల్లీలో చేపట్టిన ఆందోళనలకు ఏమాత్రం... రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడంలో విజయం సాధిస్తూ వచ్చిన ప్రధాని మోదీ అదే మార్గంలో యువతను కట్టడి చేయలేమని గుర్తించినట్టున్నారు. రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులకు అనేక బలహీనతలు ఉంటాయి. వాటిని ఉపయోగించుకొని వారందరినీ బీజేపీ పెద్దలు కట్టడి చేస్తూ వచ్చారు. ఈ కారణంగానే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అనేక గొంతులు మూగబోయాయి. యువత పరిస్థితి వేరు. పోరాడితే పోయేది ఏమీ లేదు- మహా అయితే సంకెళ్లు పోతాయి అన్నట్టుగా యువత ధోరణి ఉంటుంది. బొద్దింకల ఉద్యమంలో అదే కనిపించింది. ఆరెస్సెస్ కూడా గత కొంత కాలంగా కేంద్ర పెద్దల పోకడల పట్ల సంతృప్తిగా లేదన్న ప్రచారం ఉంది. బొద్దింకల ఉద్యమం, ఆ తర్వాత బిహార్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఖాళీ చేసిన అసెంబ్లీ స్థానాన్ని ఉప ఎన్నికల్లో కోల్పోయిన తర్వాత ఆరెస్సెస్ పెద్దలు తమ అభిప్రాయాలను బాహాటంగా చెప్పడం మొదలెట్టారు. చర్చకు మరో రూపమే నిరసన అని, ప్రజాస్వామ్యంలో అది చట్టబద్ధమని, సమస్యలను పట్టించుకోకపోతే ఆందోళనలు పుట్టుకొస్తాయని, ఎన్నికల్లో విజయాలే నాయకత్వానికి నిదర్శనం కాదని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు మోదీని దృష్టిలో పెట్టుకొని చేసినవే అన్న అభిప్రాయం ఏర్పడింది. జంతర్ మంతర్ ఉద్యమం తర్వాత మోదీ కొంత డల్‌గా కనిపిస్తున్నారు. తాజా పరిణామాలు తొలి ఎదురుదెబ్బగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నుంచి మోదీకి అనూహ్య మద్దతు లభించింది. వారిద్దరూ మోదీని ఆకాశానికెత్తారు. మోతాదుకు మించి ప్రధానిని పొగిడారన్న అభిప్రాయం కూడా ఉంది. మోదీ బలంగా ఉన్నప్పుడు చంద్రబాబు 2019లో ఆయనతో గొడవ పెట్టుకున్నారని, ఇప్పుడు మోదీ బలహీనపడుతున్నప్పుడు అవసరానికి మించి నెత్తిన పెట్టుకుంటున్నారన్న అభిప్రాయం టీడీపీ నాయకుల్లోనే ఉంది. తాము ప్రెషర్ గ్రూపుగా పనిచేస్తామని కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు ప్రకటించడం శుభపరిణామం. రాజకీయాల్లో బురద పూసుకొనేవారు ఉంటారు కనుక ఆ బురదను కడిగే వాళ్లూ ఉండాలి. మన దేశంలో అంతో ఇంతో ప్రజాదరణ పొందిన వాళ్లు విజిల్ బ్లోయర్ పాత్ర ఎంచుకోకుండా రాజకీయాల్లోకి వెళ్లి కనుమరుగవుతున్నారు. అందుకే ఒత్తిడి తీసుకురాగలిగిన ప్రెషర్ గ్రూపు అవసరం.మన దేశంలో ఏ ఒక్క వ్యవస్థ కూడా స్వతంత్రంగా పనిచేయడం లేదు. ఇంకా చెప్పాలంటే వాటిని పనిచేయనివ్వడం లేదు. పై వాళ్ల ఆదేశాలకు అనుగుణంగా వ్యవస్థలు నడుచుకుంటున్నాయి. సీజేపీ రూపంలో ఇప్పుడు మన దేశంలో జవాబుదారీతనం కోసం ప్రారంభమైన ఉద్యమం అలా చల్లబడి పోకూడదని కోరుకుందాం. జాతీయ రాజకీయాలలో బాహుబలిగా ఎదిగి, 2029 ఎన్నికల్లో కూడా మెజారిటీ సాధించి నాలుగో పర్యాయం ప్రధానమంత్రిగా కొనసాగాలని తలపోస్తున్న నరేంద్ర మోదీ ప్రభ మసకబారుతోందా? గతంలో రైతులు నెలల తరబడి ఢిల్లీలో చేపట్టిన ఆందోళనలకు ఏమాత్రం చలించని ప్రధాని మోదీ, నీట్ ప్రశ్నపత్రం లీకేజ్‌పై కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో జరిగిన ఉద్యమానికి తలొంచారా? ఎన్నికల్లో వరుస విజయాలు సాధించడమే నాయకత్వానికి నిదర్శనం కాదని ప్రధాని మోదీని దృష్టిలో ఉంచుకొనే ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించారా? అని ప్రశ్నించుకుంటే 'అవును' అనే సమాధానం వస్తోంది. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమంలో నిజానికి లక్షల సంఖ్యలో విద్యార్థులు పాల్గొనలేదు. ఆ ఉద్యమంలో పాల్గొన్న వారి సంఖ్య పది వేలకు మించి ఉండదని ఒక అంచనా. అంతకు మించిన సంఖ్యలో రైతులు చేపట్టిన ఉద్యమానికి ప్రధాని మోదీ ఎందుకు దిగి రాలేదు? అంటే కారణం లేకపోలేదు. రైతు ఉద్యమంలో కేవలం పంజాబ్, హరియాణాకు చెందిన రైతులే ఎక్కువగా పాల్గొన్నారు. వారి ఉద్యమానికి సంఘీభావంగా ఇతర రాష్ట్రాల రైతులు ఉద్యమ బాట పట్టలేదు. విద్యార్థులు చేపట్టిన ఉద్యమం అలా కాదు. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల్లో ఎంత మంది పాల్గొన్నారనే దానికంటే... సదరు ఉద్యమానికి మద్దతుగా అనేక రాష్ట్రాలలో, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో విద్యార్థులు రోడ్డెక్కడం కీలకం! బహుశా ఈ పరిణామం ప్రధాని మోదీ ఒక మెట్టు దిగి వచ్చేలా చేసి ఉంటుంది. జెన్‌జీ ఉద్యమాల వల్ల శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ప్రభుత్వాలు మారిపోయాయి. ఇప్పుడా దేశాలలో జెన్‌జీ ప్రభావం కనిపిస్తోందా? అంటే అది వేరే విషయం! మన దేశంలో కూడా జెన్‌జీ ఉద్యమాలు ప్రభుత్వాలను మార్చగలవా? అంటే ఆ పరిస్థితి లేదనే చెప్పాలి. అయితే... దేశ ప్రజలలో, ముఖ్యంగా యువతలో అశాంతి, అసహనం నెలకొన్న విషయాన్ని జంతర్ మంతర్ ఉద్యమం ప్రస్ఫుటం చేసింది. ఈ కారణంగానే క్షేత్రస్థాయి పరిస్థితులను గమనించిన ప్రధానమంత్రి మోదీ రాజీకి దిగి వచ్చి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించి ఉంటారు.

**ఊహించని విస్తరణ** నిజానికి విద్యార్థుల ఉద్యమాన్ని బీజేపీ పెద్దలు ప్రారంభంలో సీరియస్‌గా తీసుకోలేదు. ఫలితంగా ఉద్యమం విస్తరించింది. నరేంద్ర మోదీ వంటి బలమైన నాయకుడు ఇలాంటి ఉద్యమాలకు తలొగ్గుతారని ఎవరూ ఊహించలేదు. అయితే, రాజకీయ పరిశీలకుల అంచనాలకు భిన్నంగా ప్రధాని మోదీ విద్యార్థుల డిమాండ్లకు ఓకే చెప్పారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కూడా మొదటిసారిగా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వద్ద గంటల తరబడి ఆందోళన చేశారు. చివరికి వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని వ్యాన్‌లలో తరలించవలసి వచ్చింది. ఈ సంఘటనతో రాహుల్ గాంధీలో ఫైటర్ ఉన్నాడన్న భావన రాజకీయ పరిశీలకులలో ఏర్పడింది. రాజకీయ పార్టీలే కాదు ఇతర వ్యవస్థలు కూడా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమాన్ని ప్రారంభంలో సీరియస్‌గా తీసుకోలేదు. అయితే, జంతర్ మంతర్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల తర్వాత ఆయా వ్యవస్థలు, ఆ వ్యవస్థల్లోని ప్రముఖులు గొంతులు సవరించుకున్నారు. ప్రముఖుల స్వరాలు మారాయి అనే దానికంటే ఆయా వ్యవస్థలు ఉలిక్కిపడ్డాయనడం సబబుగా ఉంటుంది. రాజకీయ పార్టీలు, న్యాయ వ్యవస్థతో పాటు మీడియాపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతున్న దాఖలాలు కొంత కాలంగా కనిపిస్తున్నాయి. తమకు జవాబుదారీతనం కావాలని ఈ దేశ యువత, ముఖ్యంగా విద్యార్థులు కోరుకుంటున్నారని ఆయా వ్యవస్థలు మొదటిసారిగా గుర్తించాయి. రాజ్యాంగ పరమైన రక్షణలో ఉన్న న్యాయ వ్యవస్థ కూడా పరిస్థితి తీవ్రతను గుర్తించాల్సి రావడం ముదావహం. విద్యార్థులు రాళ్లు రువ్వినా ప్రభుత్వం బల ప్రయోగం చేయరాదని సుప్రీం కోర్టు సూచించడం ఇటీవలి కాలంలో యువత సాధించిన విజయంగా పేర్కొనవచ్చు. న్యాయ వ్యవస్థ సైతం దిద్దుబాటు చర్యలు చేపట్టిన నేపథ్యంలో రాజకీయమే శ్వాసగా ఎదిగిన ప్రధానమంత్రి మోదీ మాత్రం పరిస్థితులను ఆకళింపు చేసుకోకుండా ఉంటారా? పరిస్థితులు అనువుగా లేనప్పుడు ఒక అడుగు వెనక్కు తగ్గడం ఓటమిని అంగీకరించడం కాదు. అదొక యుద్ధ నీతి! అందుకే విద్యార్థుల విషయంలో ప్రధాని మోదీ వెనక్కు తగ్గారు. ఈ చర్య ద్వారా తన ప్రభుత్వంపై యువతలో వ్యతిరేకత విస్తరించకుండా కట్టడి ప్రయత్నాలకు ఆయన శ్రీకారం చుట్టారని భావించవచ్చు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడంలో విజయం సాధిస్తూ వచ్చిన ప్రధాని మోదీ అదే మార్గంలో యువతను కట్టడి చేయలేమని గుర్తించినట్టున్నారు.

**భిన్న అనుభవం...** రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులకు అనేక బలహీనతలు ఉంటాయి. ఆ బలహీనతలను ఉపయోగించుకొని వారందరినీ బీజేపీ పెద్దలు కట్టడి చేస్తూ వచ్చారు. ఈ కారణంగానే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అనేక గొంతులు మూగబోయాయి. అధికారానికి ఎదురొడ్డి పోరాడలేకపోయాయి. యువత, ముఖ్యంగా విద్యార్థుల పరిస్థితి వేరు. పోరాడితే పోయేది ఏమీ లేదు మహా అయితే సంకెళ్లు పోతాయి అన్నట్టుగా యువత ధోరణి ఉంటుంది. బొద్దింకల రూపంలో జరిగిన ఉద్యమంలో అదే కనిపించింది. ప్రభుత్వాలలో నిరంకుశ పోకడలు పొడసూపినప్పుడు ఏదో ఒక రూపంలో ఆందోళనలు పుట్టుకొస్తాయి. ధిక్కారమును సైతునా అన్నట్టుగా... నిరసనలను సహించబోమని పాలకులు భీష్మించుకుంటే కుదరదు. బీజేపీని వెనకుండి నడిపించే ఆరెస్సెస్ కూడా గత కొంత కాలంగా కేంద్ర పెద్దల పోకడల పట్ల సంతృప్తిగా లేదన్న ప్రచారం ఉంది. అయితే, ఎన్నికల్లో వరుస విజయాలు సాధిస్తుండటం వల్ల ఆరెస్సెస్ పెద్దలు తమ అభిప్రాయాలను లోలోపలే దాచుకున్నారు. బొద్దింకల ఉద్యమం, ఆ తర్వాత బిహార్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఖాళీ చేసిన అసెంబ్లీ స్థానాన్ని ఉప ఎన్నికల్లో కోల్పోయిన తర్వాత ఆరెస్సెస్ పెద్దలు తమ అభిప్రాయాలను బాహాటంగా చెప్పడం మొదలెట్టారు. చర్చకు మరో రూపమే నిరసన అని, ప్రజాస్వామ్యంలో అది చట్టబద్ధమని, సమస్యలను పట్టించుకోకపోతే ఆందోళనలు పుట్టుకొస్తాయని, ఎన్నికల్లో విజయాలే నాయకత్వానికి నిదర్శనం కాదని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోదీని దృష్టిలో పెట్టుకొని చేసినవే అన్న అభిప్రాయం ఏర్పడింది. ప్రస్తుత రాజకీయాలలో బీజేపీ అతి పెద్ద జాతీయ పార్టీ అయితే, ప్రధాని మోదీ హోం మంత్రి అమిత్ షాల చేతుల్లోకి ఆ పార్టీ నాయకత్వం వెళ్లిన తర్వాత అదొక జాతీయ స్థాయి ప్రాంతీయ పార్టీగా మారిపోయిందన్న అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. నిర్ణయాలన్నీ ఆ ఇరువురి కనుసన్నల్లోనే జరుగుతూ వచ్చాయి. పార్టీలో అప్పటివరకు బలమైన నాయకులుగా చలామణి అయిన వారు సైతం మూగబోయారు. ఆ ఇద్దరికీ తప్ప మిగతా వారెవరికీ పార్టీ నిర్ణయాలతో సంబంధం లేకుండా పోయిందన్న భావన బీజేపీ శ్రేణుల్లో వ్యాపించింది. దీంతో ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఉండినట్టుగా బీజేపీలో కూడా వ్యక్తి పూజ మొదలైంది. ఆరెస్సెస్ వంటి సంస్థ సైతం మౌనంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ముఖ్యమంత్రుల ఎంపికపై కూడా బీజేపీలో అంతర్గతంగా అసంతృప్తి కనిపించింది. అయితే మోదీషాలను ఎదిరించే పరిస్థితి లేనందున అసంతృప్తి అక్కడితో ఆగిపోయింది. ఉత్తరప్రదేశ్ మినహా మిగతా ఉత్తరాది రాష్ట్రాలలో బలమైన నాయకులు పక్కకు తప్పుకోవలసిన పరిస్థితులు కల్పించారు. ఈ కారణంగానే తాజాగా బిహార్, మధ్యప్రదేశ్‌లలో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయింది. గుజరాత్‌లో కూడా గతంతో పోలిస్తే మెజారిటీ భారీగా తగ్గిపోయింది.

కాంగ్రెస్ పార్టీ కూడా ఒకప్పుడు ఇలాగే రాష్ట్రాలలో బలమైన నాయకులను పక్కన పెట్టింది. ఫలితంగా ఆ పార్టీ ఇప్పుడు ఏ స్థితికి చేరిందో చూస్తున్నాం. బీజేపీ కూడా అదే బాటలో పయనిస్తోందన్న అభిప్రాయం ఆ పార్టీ నాయకుల్లో లేకపోలేదు. అయితే మోదీషాల వద్ద ఆ మాట చెప్పలేని స్థితి! అంతా ఆ ఇద్దరే చూసుకుంటారులే అన్న భావన పార్టీ శ్రేణుల్లో ఏర్పడింది. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ఉద్యమం రాజకీయాల్లో కుదుపు తెచ్చింది. బీజేపీలో కూడా అంతర్మథనం మొదలైంది. విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో ప్రధాని మోదీ ఒకింత ఆత్మరక్షణలో పడ్డారు. అయినా ఆయనకు మద్దతుగా సొంత పార్టీ నుంచి ఒక్క గొంతు కూడా వినిపించలేదు. పార్లమెంటు సమావేశాలకు ప్రధాని మోదీ హోం మంత్రి అమిత్ షా రోజుల తరబడి గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి కదా! హోం మంత్రిని సభకు రావలసిందిగా సూచించండి!' అని రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్ స్వయంగా కేంద్ర మంత్రిని కోరడాన్ని చూశాం. ప్రస్తుత పరిస్థితులు, పరిణామాలు ప్రధాని మోదీ నాయకత్వ పటిమకు పరీక్షగా మారాయి.

# వైసీపీవి రాజకీయ డ్రామాలు

డీఎస్సీపై వైసీపీ రాజకీయ డ్రామాలను తిప్పికొట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో ఆయన మాట్లాడుతూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాన్ని టీడీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ఎండగట్టాలన్నారు. ఐదేళ్లు ప్రజలను భయపెట్టి పాలించిన గొడ్డలి పార్టీకి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. రాజకీయ ముసుగులో గొడ్డలి పార్టీ రౌడీయిజం, అరాచకాలు చేస్తున్న గంజాయి ముఠాలు, బ్లేడు బ్యాచ్‌లను వదిలేయాలా అని ప్రశ్నించారు.

# కాన్వాయ్ ఆపి.. ప్రకాశం బ్యారేజీని పరిశీలించిన సీఎం చంద్రబాబు

వెళుతున్న సమయంలో, మార్గమధ్యంలో తన కాన్వాయ్‌ను బ్యారేజీపై కొద్దిసేపు నిలిపివేశారు. బ్యారేజీ వద్ద నీటి లభ్యత, డెల్టాకు నీటి విడుదల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 17.52 టీఎంసీల గోదావరి జలాలను విజయవంతంగా కృష్ణా నదికి తరలించినట్లు జలవనరుల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరదల కారణంగా ఇదే సీజన్‌లో సుమారు 521 టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా కలిసిపోయిందని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు సమృద్ధిగా కృష్ణా నదికి చేరుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నీటి యాజమాన్యాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి డెల్టాలోని వివిధ కాలువలకు మొత్తం 7,158 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 3,928 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 3,115 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్‌కు 115 క్యూసెక్కుల చొప్పున నీటిని అందిస్తున్నట్లు వారు ముఖ్యమంత్రికి నివేదించారు.

## వైయస్సార్ కుటుంబం నమ్మినబంటు ప్రజానాయకుడు కే సురేష్ బాబు జన్మదిన సందర్భంగా..



**నంది ప్రతినిధి, ఆగస్టు 9, కడప జిల్లా..**నగరంలోని అపూర్వ కళ్యాణ మండపం వేదిక జరిగిన వైయస్సార్ పి రాష్ట్ర సిఈసి సభ్యులు కే సురేష్ బాబు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా పండుగ వాతావరణం లో జరిగాయి. కార్యకర్త స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగి జడ్పీ టీసీగా, జడ్పీ చైర్మన్ గా, కడప మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా, కడప జిల్లా అధ్యక్షులుగా, నేడు రాష్ట్ర సీఈసీ సభ్యులుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రజానాయకుడు మన సురేష్ బాబు అంకిత భావంతో పనిచేస్తున్న ప్రధానాయకుడు మన సురేష్ బాబు ఏ నమ్మిన బంటు అయినా ఆపదలో ఉన్న కార్యకర్త కైనా అన్నలా నిలబడి సహాయం చేసే ఆయన నాయకత్వం కడప జిల్లాకే కాకుండా రాష్ట్రానికి ఆదర్శం. ఈ వేడుకల్లో వైయస్సార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, కడప జోన్ ఇన్చార్జి పెద్ద రెడ్డి రామ్మోహన్ రెడ్డి, తుంగ రవీంద్రారెడ్డి బీహెచ్ ఇలియాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు షఫీ, అలాగే కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు మాజీ డైరెక్టర్లు మరియు భారీ సంఖ్యలో విచ్చేసి వైయస్సార్ పి శ్రేణులు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైపు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు డివిజనల్ కన్వీనర్ రంజిత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇంటింటికి తెలుగుదేశం....



**నంది ప్రతినిధి, ఆగస్టు 9, కడప జిల్లా.** ఈ సందర్భంగా కుటుంబ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు, ఆ పథకాల లబ్ధివారికి అందుతున్న తీరును తెలుసుకుంటూ ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజలు మంచి విశేషం స్పందన లభించింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా స్పందిస్తూ తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ రాణితో కలిసి మూతి ఇంచార్జిలు ఖాదర్, అనురాధ, రోజా, ప్రసన్న, శ్రీలేఖ పాల్గొన్నారు. 19వ డివిజన్ ఇంచార్జ్ గుంటి రాణి.

## నాగరాజు పేట లో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి..



**నంది ప్రతినిధి, ఆగస్టు 9, కడప జిల్లా.** కడప నగరంలోని 23వ డివిజన్ నాగరాజు పేట నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రభుత్వ విప్ మరియు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి నా నాయకత్వంలో గత రెండేళ్లుగా కోటాం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన విజయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ పాలన విజయాలకు సంబంధించిన కరపుతాను పంపిణీ చేస్తూ ప్రజల అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలు అభిప్రాయాలను తెలుసుకొని ప్రజా సంక్షేమం మరియు కడప అభివృద్ధికి ప్రభుత్వ నిరంతరం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్య పనులు

**సిపిఐ పాదయాత్ర బృందం దృష్టికి తీసుకువచ్చిన జనం**

**తెగిపోయిన సంద్ర పల్లె చెరువు కట్టను**

**మరమ్మత్తులు చేసి రోడ్డు వేయాలి**

**సోమశిల ఎత్తిపోతల పథకాన్ని మరచిన పాలకులు**



**బద్వేల్ ఆగస్టు 09నంది పత్రిక :** ప్రజాసమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలంలోని రాచయిపేట లో ఈరోజు మండల సమితి ఆధ్వర్యంలో పాదయాత్రలు ప్రారంభించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ మాట్లాడుతూ...... గోపవరం మండలంలో ఏ గ్రామానికి చెందిన ప్రజా సమస్యలు కో కొల్లలుగా ఉన్నాయని ా రామాపురం చిన్న దళిత వాడ వద్ద డ్రైనేజీ కాలువ తీసి పూడ్చకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా కనీసం మనిషి చనిపోతే దహనం చేసుకోవడానికి స్మశానం కూడా లేదని బ్రాహ్మణపల్లి లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉందని పారు తెలిపారు రచయిపేట గ్రామం లో రోడ్డుపై నీళ్లు నిలబడుతున్నాయని చెరువులో విపరీతమైనటువంటి చెట్లు మలవడంతో అక్కడ ఉన్న ముస్లిం మైనార్టీ కుటుంబాలు దోమల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనని, వీధి లైట్లు లేక చీకట్లో ఇబ్బంది పడుతున్నారనిసంద్రపల్లి గ్రామం చెరువు కట్ట తెగిపోయి 8 సంవత్సరాల అవుతున్న కేవలం చిన్నపాటి మూలకట్ట మాత్రమే వేసి బిల్లులు చేసుకున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చేయలేదని తక్షణమే చెరువు కట్ట పూర్తి చేసి రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏ గ్రామానికి వెళ్ళిన పారిశుధ్యం అష్టవ్యస్థంగా ఉందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 20వేల కోట్ల రూపాయలు తెప్పించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతుంటే నేడు ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజల సమస్యలు ఏకరు పెడుతున్నారని ఆయన తెలిపారు గోపవరం మండలానికి సోమశిల వెనుక జలాల ద్వారా అన్ని గ్రామాలకు నేరస్తుందని ఆశించిన ప్రజానీకానికి అడియాశగా మారింది తప్ప గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జీవో తీసుకువచ్చి 100 కోట్లు నిధులు కూడా కేటాయించినట్లు చెప్పినప్పటికీ ఎత్తిపోతల పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మాట మార్చిందన్నారు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు ఈ దేశ ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని ప్రధానంగా ధరలను అదుపుచేస్తామని ప్రతియేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతకు నమ్మబలికి మోసగించారని దేశంలో నిరుద్యోగం ఆకలి దరిద్రం కరిగిపోతుందని ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ప్రశ్నించే గొంతుకలు నులిమి వేస్తున్నారని దేశంలోని విద్యార్థులు యువత నరేంద్ర మోడీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత చూపిస్తున్నారని అందుకే సిపిఐ అన్ని గ్రామాల్లో పట్టణాల్లో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకుని కేంద్ర ప్రభుత్వంపై సమర శంఖం పూరించడానికి సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం తలపెట్టినామని ఆయన తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా ప్రధాని నరేంద్ర మోడీకి భజన పరులుగా మారి రాష్ట్ర అభివృద్ధిని అటకెక్కించారని సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలైనట్లు ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని చంద్రబాబు చెప్పిన చంద్రబాబు ప్రతి మహిళకు నెలకు 1500 ఇస్తారని నిరుద్యోగ యువతకు భృతి ప్రతినెలా 3000 ఇస్తానని చెప్పారని మరి ఎక్కడైనా అమలు అవుతుందా అని ఆయన ప్రశ్నించారు ఈ పాదయాత్ర బృందంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పివి రమణ మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యురాలు బొంత విజయమ్మ నాయకులు వెంకటయ్య ఓబులేసు గురయ్య లక్ష్మమ్మ బాల ఓబులేసు ఓబులమ్మ సుప్రజా రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# డీఎస్సీ 20 25 స్కాంపై సిబిఐ విచారణ చేపట్టాలి.

**నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..**




**నంది ప్రతినిధి, ఆగస్టు 9, కడప జిల్లా.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు ఏపీ జెడ్ డబ్ల్యూ ఏ ఆర్ పేరుతో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు కడప నగరంలోని దిశ పోలీస్ స్టేషన్ సమీపంలో దీక్షా శిబిరంలో కొనసాగాయి ఈ దీక్షలు వైయస్సార్ టి యు సి జిల్లా అధ్యక్షుడు జాషువా, మైనార్టీ నగర అధ్యక్షులు ఎస్ ఎఫ్ డి షఫీ, నగర అధ్యక్షుడు రమేష్ బాబు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర కార్యదర్శి కుప్పల శివ యాదవ్, రాష్ట్ర మైనార్టీ సంయుక్త కార్యదర్శి అబ్దుల్ సుభాన్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమీల్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సుంకేసుల బాదుల్లా, నాయకులు నారాయణమ్మ, కృష్ణ వెంకట్రావు, మల్లికార్జున్ రెడ్డి, ఎండి అబ్దుల్లా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ 20 25 నియమాక ప్రక్రియలు చోటు చేసుకున్న అక్రమాలు ప్రశ్నాపత్రాలు లీకేజీ ఆరోపణలు సమగ్ర సిబిఐ విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. డీఎస్సీ 20 25 స్కాంపై పూర్తిస్థాయి సిబిఐ విచారణ జరిగి విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేసే వరకు ఈ ఉద్యమం ఒక్క అడుగు కూడా వెనక్కి తగ్గదని వార స్పష్టం చేశారు. విహార దీక్ష శిబిరం మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి. అంజద్ భాష, ఎ స్. ఈ సి సభ్యులు మా సీన్ బాబు, డాక్టర్ సోహెల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, తదితర ముఖ్య నాయకులు సందర్శించే దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు. నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్ల సాధనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువత, నిరుద్యోగులు పార్టీ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు, వైయస్సార్ టి యు సి, వైయస్ఆర్టిఎఫ్ మైనార్టీ మరియు బీసీ విభాగల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బి.సి.ల హక్కుల సాధనకు రౌండ్ టేబుల్ సమావేశం: 50% చట్టసభల రిజర్వేషన్‌తో పాటు బి.సి. రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలి



**నందిపత్రిక -ప్యాపిలి** బి.సి.ల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా జాతీయ బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి.సి. సంఘాల నేతలు, కుల సంఘాల నాయకులు పాల్గొని బి.సి.ల ప్రాతినిధ్యం, వర్తమాన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం జాతీయ బి.సి. సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు తమ ప్రధాన డిమాండ్లను స్పష్టం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. బి.సి. వర్గాల సామాజిక, ఆర్థిక భద్రతను రక్షించేందుకు ప్రభుత్వం వెంటనే సమగ్రమైన 'బి.సి. రక్షణ చట్టం' తీసుకువచ్చి పక్కాగా అమలు చేయాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి.లకు పూర్వపు 44 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించి అమలు చేయాలి. అసెంబ్లీ, పార్లమెంట్ వంటి చట్టసభల్లో బి.సి.ల జనాభాకు తగినట్లుగా 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. ఈ సమావేశంలో జాతీయ బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్, రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్ కుమార్, విజయవాడ సిటీ అధ్యక్షులు శీలం మల్లేశ్వరరావులతో పాటు పలువురు బి.సి. సంక్షేమ సంఘ నాయకులు, వివిధ బి.సి. వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ బెస్ట్ క్లబ్ అవార్డులు పంపిణీ

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 09 . (నంది పత్రిక ):**2025 26 సంవత్సరానికి గాను నంద్యాల రోటరీ క్లబ్ కు 3160 డిస్టిక్ కమిటీ వారు బెస్ట్ క్లబ్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఉత్తమప్రెసిడెంట్ గా వివేకానంద రెడ్డి కి అవార్డు ఇవ్వడం జరిగింది. క్లబ్ సేవలో భాగంగావివిధ రంగాల్లో ఒకేషనల్ సర్వీస్ అవార్డు కమ్యూనిటీ సర్వీస్ అవార్డు ఎడ్యుకేషన్ అండ్ స్టూడెంట్ వెల్ఫేర్ అవార్డు పబ్లిక్ ఇమేజ్ అవార్డు మరియు బెస్ట్ సపోర్టర్స్ గా పి.డి.జి శ్రీరామ్ మూర్తి కి చిన్నపరెడ్డి కి అవార్డ్స్ వచ్చినవి. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సుధా ప్రసాద్ రెడ్డి సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి పిడిజీలు కల్లూరు రామలింగారెడ్డి శ్రీరామ్మూర్తి చిన్నపరెడ్డి అసిస్టెంట్ గవర్నర్ దండే దస్తగిరి సుబ్బరామయ్య సుధా మోహన్ రెడ్డి రామచంద్రయ్య జయకృష్ణ విజయ శేఖర్ రెడ్డి లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ రెడ్డి ఎల్ఐసి వెంకటేశ్వర్లు అరవింద ప్రసాద్ కండి హరినాథ్ కైలాసనాద్ రెడ్డి సాయి సత్యనారాయణ బాలకృష్ణుడు లక్కా భూషణం తదితరులు పాల్గొన్నారు.




# గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి..

**కడప కలెక్టరేట్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సమావేశంలో జగన్ రాథోడ్ రాష్ట్ర అధ్యక్షులు.**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కడప కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో~ా×దీూఖ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ రాథోడ్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం లోతుగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా గిరిజన సమాజం విద్య, వైద్యం, ఉపాధి, భూమి, తాగునీరు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు వంటి అనేక రంగాల్లో ఇంకా వెనుకబడి ఉందని జగన్ అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరేలా పారదర్శకమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా గిరిజన విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధిలో విద్యే అత్యంత కీలకమైన సాధనం అని, అయితే గిరిజన విద్యార్థులు అనేక అవరోధాలను ఎదుర్కొంటున్నారని జగన్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల కొరత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, డిజిటల్ సదుపాయాలు, గ్రంథాలయాలు వంటి మౌలిక వసతుల సమస్యలు ఉన్నాయని అన్నారు . అదేవిదంగా కడప జిల్లాలోని హాస్టళ్ల పరిస్థితులను మెరుగుపరచాలని జగన్ కోరారు. గిరిజన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలనిన్నారు. హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చూడాలన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక్క గిరిజన విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదని జగన్ కోరారు. గిరిజనుల జీవనాధారం భూమి, అడవులతో ముడిపడి ఉందని, అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులకు భూమి హక్కులు కల్పించడంలో ప్రభుత్వం వేగం పెంచాలని జగన్ రాథోడ్ కోరారు. దేశానికి మూలవాసులైన ఆదివాసుల దినోత్సవానికి జిల్లా ఉన్నత అధికారులు బాధకారం అని జగన్ రాథోడ్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ రోజు వెనుకబడిన గిరిజనుల అభివృద్ధి కోసం అంటూ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తుంటే కడపలో జిల్లా స్థాయి అధికారులు రాకపోవడం దారుణం అని జగన్ రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సేవా మార్గంలో అందరి చెంతకు - విశ్వ హిందూ పరిషత్



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 09. (నంది పత్రిక ):**విశ్వ హిందూ పరిషత్ సేవా విభాగం ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా ప్రతి నెలా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక అరుంధతి నగర్ లో ఆదివారం నాడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్టు జగజ్జనని ప్రఖండ అధ్యక్షులు సుహాసిని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సేవలు అందించిన డా: నీలా ప్రసాద్ యాదవ్ (లక్ష్మి ప్రియ గ్యాస్ట్రో సర్జికల్స్) మరియు డా: క్రాంతి కిరణ్ (కిరణ్ ఆర్థోపెడిక్ సెంటర్) ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి నంద్యాల బ్లడ్ సెంటర్ అధినేత అచ్చు ని నగర సేవా విభాగం సభ్యులు సన్మానించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో 150 మంది వైద్య సేవను పొందారని , వైద్య సేవతో పాటు యువతి యువకులకు అవసరమైన ఉపాధికి సంబంధించిన శిక్షణను ఇవ్వటానికి కూడా విశ్వ హిందూ పరిషత్ సేవా విభాగం ప్రయత్నాలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి నాగిరెడ్డి, విశేష సంపర్క ప్రముఖ్ శేషసాయి, డా లలిత సరస్వతీ , నరాల అరుణ , సుకుమాంబ , సేవా విభాగం సభ్యులు గురవయ్య ,శివ శంకర్ రెడ్డి, ఆదినారాయణ, చింతలపల్లి వాసు, మురలీధర్ రెడ్డి , నరసింహా, లక్ష్మీ నరసింహ , రవి , గౌతమ్ , సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులతో ఉద్యమాలు ఆపలేరు:

**కామనురు శ్రీనివాసులురెడ్డి..**

**ఏపీజెన్‌కో ఆర్టీపీపీ యాజమాన్యం జారీ చేసిన చట్టవిరుద్ధ సర్క్యులర్ మెమో 507/26ను వెంటనే ఉపసంహరించుకోవాలి:**

**సిఐటియూ డిమాండ్**



**కడప:** కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోయునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యు.ఈ.ఈ.యు - బి-1829) డిమాండ్ చేశాయి. కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలోని డాక్టర్ ఎం.వి.ఆర్. రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్టీపీపీ) యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల రాజ్యాంగ, కార్మిక హక్కులను కాలరాస్తూ జారీ చేసిన సర్క్యులర్ మెమో నెం. 507/26 (తేదీ: 08-08-2026)ను వెంటనే ఉపసంహరించుకోవాలని సి మరియు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యు.ఈ.ఈ.యు - బి-1829) డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరగనున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఆర్టీపీపీ యాజమాన్యం కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. కార్మికులను పరిశ్రమ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లనివ్వకుండా బంధించడం, సెలవులు నిరాకరించడం, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేయడం అత్యంత అప్రజాస్వామికమని మండిపడ్డారు. రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన: భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం కార్మికులకు ఉన్న ప్రశాంత నిరసన హక్కును కాలరాయడం పూర్తిగా చట్టవిరుద్ధం. బలవంతపు చాకిరీ శిక్షార్హమైన నేరం: కార్మికుల ఇష్టానికి విరుద్ధంగా బలవంతంగా పని చేయించడం వెట్టి చాకిరీ (రద్దు) చట్టం, 1976 ప్రకారం శిక్షార్హమైన నేరం. చట్టపరమైన చర్యలు: ఆర్టీపీపీ యాజమాన్యం ఈ అక్రమ సర్క్యులర్‌ను తక్షణమే వెనక్కి తీసుకోకపోతే కడప జిల్లా లేబర్ కమిషనర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేస్తాం. యాజమాన్యం ఎన్ని ఆంక్షలు విధించినా, బెదిరింపులకు దిగినా కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ పోరాటంలో భాగంగా ఆగస్టు 10న తలపెట్టిన "చలో విజయవాడ" కార్యక్రమం జరిగి తీరుతుందని శ్రీనివాసులురెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## డిఎస్సి లో జరిగిన అక్రమాలపై జరిగే నిరసన ర్యాలీలో పాల్గొనండి.

**మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపు.**

**బేతంచెర్ల ఆగస్టు 9 ( నందిపత్రిక ).** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవినీతి, అక్రమాలను నిరసిస్తూ, సోమవారం డోన్ పట్టణంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో,డోన్ నియోజక వర్గ పరిధిలో ఉన్న,బేతంచెర్ల పట్టణము మరియు బేతంచెర్ల మండల వైసిపి శ్రేణులు,సానుభూతి పరులు,విద్యార్థులు కదలి రావలయునని,రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపు నిచ్చారు. 10-08-2026 సోమవారం ఉదయం 10 గంటలకు,డోన్ పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉన్న మధు ఫంక్షన్ హాల్ నుంచి,ర్యాలీ ప్రారంభమై,పాత బస్టాండ్ సెంటర్ (సమైక్యాంధ్ర కట్ట)వరకు కొనసాగు తుందని తెలిపారు. డీఎస్సీలో జరిగిన అవక తవకలపై నిరసనగా నిర్వహిస్తున్న ఈ ర్యాలీకి విద్యార్థులు,నిరుద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివారం బేతంచెర్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయం వారు ప్రకటన ద్వారా తెలియ జేశారు.



# పత్తి పరిశోధనలో రవీంద్రనాథ్‌ది చెరగని ముద్ర

## రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగిన శాస్త్రీయ ప్రస్థానం
## గౌరవ డాక్టరేట్ అందుకున్న రవీంద్రనాథ్ కు ఘన సన్మానం..

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 09 . (నంది పత్రిక ):**పత్తి పరిశోధనా రంగంలో 36 సంవత్సరాలపాటు విశిష్ట సేవలందించి, దేశవ్యాప్తంగా రైతాంగ అభ్యున్నతికి తన పరిశోధనలను అంకితం చేసిన నంద్యాల పట్టణానికి చెందిన విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ కాదర్‌బాద్ రవీంద్రనాథ్ కు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ అందించడం నంద్యాల ప్రాంతానికే కాకుండా రాయలసీమ రైతాంగానికి గర్వకారణమని పలువురు ప్రముఖులు కొనియాడారు. 90 సంవత్సరాల వయసులో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఆదివారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో డాక్టర్ రవీంద్రనాథ్‌కు ఘన అభినందన సభ నిర్వహించారు.నంది రైతు సమాఖ్య అధ్యక్షులు బీవీ రామసుబ్బారెడ్డి, కార్యదర్శి ఎంవీ కృష్ణారెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ సభకు నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. మాతృభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు సమన్వయకర్తగా వ్యవహరించారు. పత్తి పరిశోధనలో డాక్టర్ రవీంద్రనాథ్ చేసిన సేవలు అసాధారణమైనవని సభలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయవిశ్వవిద్యాలయానికి చెందిన పత్తి ప్రాంతీయ పరిశోధనా కేంద్రంలో 1959 నుంచి 1996 వరకు వివిధ హోదాల్లో శాస్త్రవేత్తగా పనిచేసిన ఆయన, తన 36 ఏళ్ల సుదీర్ఘ పరిశోధనా ప్రస్థానంలో 60కి పైగా పరిశోధనా పత్రాలను జాతీయ, అంతర్జాతీయ శాస్త్రీయ పత్రికల్లో ప్రచురించారు.ఆయన అభివృద్ధి చేసిన 'నరసింహ' పత్తి వంగడం భారతదేశంలో హైబ్రిడ్ పత్తి విత్తనాల అభివృద్ధికి మాతృకగా నిలిచిందని వక్తలు గుర్తుచేశారు. నరసింహ విత్తన ఆధారంగా అభివృద్ధి చెందిన హైబ్రిడ్ పత్తి వంగడాలు దేశంలో కోటి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సాగవుతున్నాయని పేర్కొన్నారు. పత్తి విత్తనాల వాణిజ్యం ద్వారా ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల పన్ను ఆదాయం సమకూరే స్థాయికి ఆయన పరిశోధనల ప్రభావం విస్తరించడం ఆయన శాస్త్రీయ ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. నరసింహ, అరవింద తదితర పత్తి వంగడాల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని, అధిక దిగుబడులు సాధించేందుకు అవసరమైన శాస్త్రీయ సాగు పద్ధతులపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో రైతులకు అవగాహన కల్పించారని పేర్కొన్నారు. ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమాల ద్వారా పత్తి సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు విలువైన సూచనలు అందించారని గుర్తుచేశారు.పత్తి పరిశోధనపై తనకున్న అపార అనుభవాన్ని అంతర్జాతీయ వేదికలపై కూడా పంచుకున్న డాక్టర్ రవీంద్రనాథ్ అనేక దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ పరిశోధనా సంస్థల్లో ఉపన్యాసాలు ఇచ్చారని సభలో వివరించారు. యూరోపియన్ దేశాలతో పాటు అమెరికా, బంగ్లాదేశ్ తదితర దేశాల్లోని వ్యవసాయ కేంద్రాలను సందర్శించి అధిక దిగుబడుల సాధనకు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులను వివరించారని తెలిపారు. రైతాంగానికి, వ్యవసాయ పరిశోధనకు ఆయన చేసిన అపార సేవలకు 2015లో జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారని, అదే ఏడాది రైతు నేస్తం ఫౌండేషన్ వారి ఉత్తమ శాస్త్రవేత్త పురస్కారాన్ని కూడా అందుకున్నారని పేర్కొన్నారు. ఆయన ప్రతిభకు, సేవలకు దాదాపు 14 ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయని తెలిపారు. సభలో పాల్గొన్న పోచా బ్రహ్మానందరెడ్డి, బీవీ రామసుబ్బారెడ్డి, ఎంవీ కృష్ణారెడ్డి, డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు, వెంకటరామిరెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, ప్రముఖ న్యాయవాది రామచంద్రారెడ్డి, డాక్టర్ గెలివి సహదేవుడు, శ్రీనిధి రఘువీర్, శ్రీనివాసమూర్తి, శివరామకృష్ణారెడ్డి, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ ఎన్‌సీ లక్ష్మయ్య, డాక్టర్ కురుమేటి కిషోర్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ రవీంద్రనాథ్ పరిశోధనలు రైతు జీవితాలతో ముడిపడినవని, ప్రయోగశాలలో ప్రారంభమైన ఆయన పరిశోధనలు లక్షలాది రైతుల పొలాలకు చేరి ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చాయని ప్రశంసించారు.



# తహసిల్దార్ వాహనం వినియోగంపై ఆరోపణలు.. విచారణకు డిమాండ్

**వెలుగోడు, ఆగస్టు 09 (నంది పత్రిక):** వెలుగోడు తహశీల్దార్ అధికారిక వాహనం వినియోగం, బిల్లుల చెల్లింపులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన పత్రాల వాహనం ఆధారంగా ఒప్పందం, ఆర్సీ నంబర్లు, మీటర్ రీడింగులు, టూర్ డైరీల్లో తేడాలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఒప్పంద పత్రాల్లో ఏపీ21 టి డబ్ల్యు1216 వాహనం నంబర్ ఉండగా, ఆర్సీ పత్రంలో ఏపీ 21టిఏ 1216 గా గుర్తించబడింది. అలాగే ఒప్పందానికి భిన్నమైన వాహనం వినియోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నెలకు 2,200కి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి, కొన్ని నెలల్లో 1,775, 1,645, 1,983 సంవత్సరాలకు మాత్రమే నమోదైనట్లు, అయినా నెలకు రూ.33,780 చొప్పున పూర్తి బిల్లులు చెల్లించినట్లు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా అబ్దుల్లాపురం, వెల్పనూరు, రేగడగూడూరు పర్యటనలకు టూర్ డైరీలో 76 కేంద్రాలు నమోదు చేయడంపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాహన పొల్యూషన్ సర్టిఫికెట్‌కు సంబంధించి కూడా కోరిన కాలానికి సంబంధించిన పూర్తి వివరాలు అందలేదని గుర్తించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రజాధనం దుర్వినియోగం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే ఏపి.జేపీఎస్ లక్ష్యం

**బేతంచెర్ల ఆగస్టు 9 ( నందిపత్రిక).....** జర్నలిస్టుల సంక్షేమమే ఏపి.జేపీఎస్ లక్ష్యమని ఏపి.జేపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల శివరామయ్య ఆచారి అన్నారు. బేతంచెర్ల కార్యాలయంలో ఆదివారం నూతన కమిటీ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. మండల ఏపీ.జేపిఎస్ కమిటీ అధ్యక్షునిగా జె.మద్దిలేటి స్వామిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద, చిన్న అన్న తారతమ్యం లేకుండా, జర్నలిస్టు లందరికీ తగిన న్యాయం చేస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల భద్రత రక్షణకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఎటువంటి సమస్య కలిగినా,ఏపీ.జేపిఎస్ అండగా నిలిచి పరిష్కరించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితిని బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్, సహాయ కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగన్న గౌడ్, బేతంచర్ల పాత్రికేయులు దస్తగిరి, బాల శేఖర్, నాగమధు, మద్దిలేటి స్వామి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో అభయ డే

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 09. (నంది పత్రిక ):**నంద్యాల ప్రసూతి ,స్త్రీ వ్యాధి వైద్యుల సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అభయ డే కార్యక్రమాన్ని సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ, కోశాధికారి డాక్టర్ సునీతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ 2024లో కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన మహిళా వైద్యురాలి హత్య ఘటన అనంతరం వైద్య సిబ్బంది భద్రతపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ ప్రారంభమైందన్నారు. ఆసుపత్రులలో వైద్యులు,నర్సులు, ఇతర ఆరోగ్య రక్షణ సిబ్బందిపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండించడంతో పాటు, విధులు నిర్వహించే సమయంలో వారికి భద్రత కల్పించాలనే ఉద్దేశంతో అభయ డేను దేశవ్యాప్తంగా జాతీయ గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవలు అందించే వైద్య సిబ్బంది భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వర్తించేలా సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై, సమాజంపై ఉందన్నారు.

ఆరోగ్య సిబ్బందిపై హింసకు తావులేకుండా సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో వైద్య సిబ్బంది రక్షణ చట్టం సత్వరమే తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో వైద్యం పొందుతూ రోగి మరణించిన సందర్భంగా కానీ, ఏదైనా ఇబ్బంది తలెత్తిన సమయంలో రోగి బంధువులు ఫిర్యాదు చేసినప్పుడు పోలీసు శాఖ సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా అనుసరించాల్సిన నిర్దిష్ట విధివిధానాలు రూపొందించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని కోరారు. గైనకాలజీ వైద్యుల సొసైటీ కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి సమావేశంలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది 2008 రక్షణ చట్టాన్ని సవరించి, వైద్య సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడిన వారికి ఇప్పుడు ఉన్న రెండు సంవత్సరాల కారాగార శిక్షను ఏడు సంవత్సరాలకు పెంచి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడానికి అనువుగా కఠిన తరం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ రాణి, కోశాధికారి డాక్టర్ సునీత, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ నాగ రేఖ,డాక్టర్ అరుణ కుమారి,డాక్టర్ శిల్ప,డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ గింజుపల్లి అనూష పాల్గొన్నారు.




# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి.

**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 09 (నంది పత్రిక):** దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని దివ్యాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జూరి మరియదాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలోని సచివాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో వికలాంగుల ఆదరణ సేవా సమితిఅధ్యక్షులు జజ్జూరి మరియదాసు మాట్లాడుతూ దివ్యాంగులకు జరుగుతున్నటువంటి అన్యాయాలు అక్రమాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. గ్రామాలలో దివ్యాంగులపై దాడులు ప్రతిదారులపై ప్రభుత్వం దృష్టి సాధించాలని ఎందుకంటే అనేక చోట్ల అక్రమంగా ఆస్తులు గుంజుకోవడం దౌర్జన్యంగా భయపెట్టడం లాంటి చర్యలు రుద్రవరం మండలంలో చాలా గ్రామాలలో జరిగాయన్నారు. దాడుల గురించి అధికారులకు విన్నవించుకున్న ప్రభుత్వ అధికారులు సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నార న్నారు. అది చాలా బాధాకరమని 2016 చట్టంలో 92 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులను కోరారు. అంతేకాకుండా దివ్యాంగులకు 35 కేజీల అంతోదయ కార్డు మంజూరు చేయాలని ఇంటి స్థలాలు కేటాయించి వాటిలో ప్రభుత్వం ఇచ్చే పక్క గృహాలు మంజూరు చేయాలని షూరిటీ లేకుండా బ్యాంకు రుణాలు వ్యాపార నిమిత్తమై మంజూరు చేయాలని అలాగే ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్, గ్రామ అధ్యక్షురాలు మరియమ్మ ,

నాగరాజు మల్లేష్ ,సలహాదారులు లక్ష్మిరెడ్డి ,పుల్లారెడ్డి ఎల్లప్ప సత్తార్ మరియు గ్రామ దివ్యాంగులు దివ్యాంగులు పాల్గొన్నారు.




# 1967 నాటి పురాతన వంతెన దిమ్మెలకు పగుళ్లు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 9:** బండి ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న వంతెన దిమ్మెలకు పగుళ్లు ఏర్పడ్డాయి. ప్రస్తుతం కుందూనది పూర్తిగా ఎండిపోవడంతో దిమ్మెలకు పగుళ్లు ఏర్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. 1967 వ సంవత్సరంలో కుందూనదిపై ఈ వంతెన నిర్మాణం జరిగిందని పెద్దలు చెబుతూ ఉన్నారు. అప్పటి కాలంలో ఈ వంతెనను పటిష్టంగా నిర్మించడం జరిగింది. కాలక్రమేనా భారీ వర్షాల కారణంగా వరద నీరు ఈ వంతెన ద్వారా ప్రవహించినప్పుడు వంతెన కు ఉన్న దిమ్మెలు కోతకు గురయ్యాయి. కుందూనదిలో నీటి ప్రవాహం లేకపోవడంతో దిమ్మెలు దెబ్బతిన్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వంతెనకు ఇరుప్రక్కల సపోర్టు లేకపోవడంతో చాలామంది వంతెన పైనుండి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈ విషయాన్ని గుర్తించిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ వంతెనకు ఇరు ప్రక్కల లావుపాటి ఇనుప కడ్డీలను ఏర్పాటు చేసి పుణ్యం కట్టుకున్నారు. ప్రస్తుతం వంతెన కింద భాగంలో ఉన్న దిమ్మెలు దెబ్బతినడంతో భవిష్యత్తులో వంతెన దెబ్బ తినే ప్రమాదం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదీగాక బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు 50 లక్షల రూపాయలతో రోడ్డు వెడల్పు చేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు అంచనాలు తయారు చేస్తున్నారు. వంతెన కింది భాగంలో దెబ్బతిన్న దిమ్మెలను మరమ్మత్తు చేయించడంలో అధికారులు దృష్టి చారించాలని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వెలుగోడు జెడ్పీహెచ్ఎస్ వజ్రోత్సవాలకు కమిటీలు ఏర్పాటు చేశారు

## 2027 జనవరి 16, 17న ఘనంగా నిర్వహణకు నిర్ణయం

**వెలుగోడు, ఆగస్టు 9 (నంది పత్రిక):** వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేశారు. ఆదివారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ 0.3లో ఈ మేరకు నిర్ణయించారు. పూర్వ విద్యార్థుల సంఘం గౌరవాధ్యక్షులు గుర్రం జైపాల్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఫైనాన్స్, ఫుడ్, పార్, కల్చర్, వాటర్, మెడికల్, ఫోటోగ్రఫీడిజిటల్ స్క్రీన్, మీడియా, పబ్లిసిటీ, ఇన్విటేషన్స్, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. సమావేశానికి హాజరుకాలేకపోయిన పూర్వ విద్యార్థులు సైతం తమకు ఆసక్తి ఉన్న కమిటీలలో చేరి బాధ్యతలు చేపట్టాలని నిర్వాహకులు సూచించారు.పూర్వ విద్యార్థుల అంగీకారంతో 2027 జనవరి 16, 17 తేదీల్లో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. రివ్యూ మీటింగ్ 0.4ను సెప్టెంబర్ 12న నిర్వహించడం తదుపరి వీక్షణ. వేడుకలను చిరస్మరణీయంగా నిర్వహించేందుకు ప్రతి పూర్వ విద్యార్థి సహకరించాలని. వజ్రోత్సవాల నిర్వహణకు పూర్వ విద్యార్థులు, దాతలు విరాళాలు ప్రకటించారు. ఏబీఎన్ మేనేజర్ చంద్రశేఖర్‌రెడ్డి రూ.5 వేలు, యన్నం సుధాకర్‌రెడ్డి రూ.10,116, టీచర్ జై మహమ్మద్ రఫీ రూ.5 వేలు అందించారు. అలాగే వర్మ స్కూల్స్ (కర్నూలు) అధినేత, పూర్వ విద్యార్థి వర్మ ప్రతి సంవత్సరం నిర్వహించే అభినందన సభకు రూ.10 వేల చొప్పున అందజేస్తానని విద్యార్థులను ప్రకటించారు.విరాళాలు అందించిన దాతలను పూర్వ విద్యార్థులు కరతాళ ధ్వనులతో అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థి అంజలి 'స్నేహం'పై ఆలపించిన మధురమైన గీతం సభికులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో గురువర్యులు చంద్రశేఖర్ రెడ్డి పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు రామలింగారెడ్డి, మక్బూల్ బాషా, జయరామిరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి (ఏబీఎన్ మేనేజర్), వర్మ దంపతులు( వర్మ స్కూల్స్ కర్నూల్) అంజలి, సుజాత, ఎంపీపీ లాలం రమేష్, మాజీ సర్పంచ్ వేల్పుల జైపాల్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇలియాస్ ఖాన్, పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు రామలింగారెడ్డి, మక్బుల్ భాష, జయరామిరెడ్డి, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సుంకులమ్మ వీధి బైటి పేట లో సిపిఐ పాదయాత్రలు




**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 09. (నంది పత్రిక ):**సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మూడవరోజు సుంకులమ్మ వీధి బైటి పేట బైర్మల్ సీట్ లో ప్రచారం నిర్వహించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.ఈ ప్రచార జాతకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.నాయకత్వం వహించిన వారు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్ ఏఐటీయూసీ మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ సరోజమ్మ ఉన్నారు.అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అనేక సమస్యలు తాండవిస్తున్నా పట్టణములోని మురికివాడలో అనేక దుర్భమైన జీవితం గడుపుతున్నారు.సరైన మౌలిక వసతులు లేకుండా జీవిస్తున్నారు పట్టణ శివారు ప్రాంతాలలో సీసీ రోడ్లు వీధి కాలువలు సరైన విద్యుత్ దీపాలు లేక జీవిస్తున్నారు.ఇటువంటి సమస్యల పైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా వార్డులలో ప్రచారం నిర్వహించి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సుంకులమ్మ వీధి బయటిపేట శాఖా కార్యదర్శులు సహాయ కార్యదర్శులు పార్టీ సభ్యులు ఇళ్ల స్థలాల అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుద్రవరం లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు.

**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 09 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరంలోని ఎస్సీ కాలనీలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వడ్డె రామకృష్ణుడు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం పంచాయతీ లోని ఎస్సీ కాలనీ లో ప్రతి వీధి వీధి కి తిరిగి వీధి దీపాలసమస్యలు ఎక్కడ ఉన్నాయో తానే స్వయంగా తెలుసుకొని తన పర్యవేక్షణ లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే గ్రామపంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తామనీ తెలియజేసారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు పారిశుధ్యం , త్రాగు నీటి సరపర వీధి దీపాలను ఏర్పాటు చేసే లక్ష్యంతో గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించి పన్నులను సకాలంలో చెల్లించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# పిజిఆర్ఎస్ సేవలపై పై క్యూఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి



**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చున్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు.

**క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్** ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి,

వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# 202 డివిజన్లో ఘనంగా ఇంటింటికి డోర్ టు డోర్ ప్రచారం..



**నంది ప్రతినిధి, ఆగస్టు 9, కడప జిల్లా.** ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలకు తీసుకెళ్లిన టిడిపి నాయకులు ప్రజల నుంచి విశేష ఆదరణ కడప ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ మాధవరెడ్డి, టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి వారి ఆదేశాల మేరకు కడప నగరంలోని 26వ డివిజన్ ఇంటింటికి టిడిపి డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ఉత్సాహపరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ప్రజల కోసం చెబుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ ప్రజాహిత పాలన గురించి వివరించారు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ మీ వెంట మేముంటాం తెలుగుదేశం పార్టీ మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అంటూ తమ పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ చావ ల ముడి శంకర్, మాది ఎస్ఎస్ఎల్ నగర్ కార్యదర్శి మున్నంగి రాజారత్నం, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, 17శ్రీ బూత్ ఇన్చార్జి విశ్వనాథ్, టిడిపి నాయకులు శేఖర్, 26వ డివిజన్ నాయకులు ఆనంద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రతి ఇంటికి చేరవేసి ప్రజల ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు.

# నేడు (10వ తేదీ) పీజీఆర్ఎస్ కార్యక్రమం..!

**కడప బ్యూరో చీఫ్, ఆగస్టు 9: నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించనున్నట్లు డీఆర్వో మల్లికార్జునుడు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలతో హాజరై వినతిపత్రాలు సమర్పించాలని కోరారు. అలాగే గతంలో సమర్పించిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని, పాత అర్జీలకు సంబంధించిన రసీదు ఉంటే వెంట తీసుకురావాలని సూచించారు.

# బుచ్చమ్మ తోటలో తనిఖీలు ఏఎస్పీ సుస్మిత ఆకస్మిక తనిఖీలు

## జిల్లాలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత



**మహానంది, ఆగస్టు 09 (నంది పత్రిక):–** మహానంది మండలం పరిధిలోని బుచ్చమ్మ తోటలో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఆదివారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సుస్మిత ఆధ్వర్యంలో ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులు కార్టన్ అండ్ సర్చ్ కార్యక్రమంలో భాగంగా బుచ్చమ్మ తోటలో తనిఖీలు నిర్వహించారు.చుట్టుపక్కల ప్రాంతాలలో,అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సుస్మిత మాట్లాడుతూ జిల్లాలో ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా పెంచేందుకు, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, విస్తృత తనిఖీలు మరియు ప్రత్యేక నిఘా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.



# వైభవంగా కనకదుర్గమ్మకు ఆషాఢమాస పట్టు సమర్పణ



**నంద్యాల ఆగస్టు 9 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాఢమాస పట్టు సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య మహిళా కార్యదర్శి చెన్నమరాజు వసుంధర దేవి నాయకత్వంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పట్టు చీర, తాంబూలాలు మరియు మంగళద్రవ్యాలను సమర్పించారు.అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు భక్తి గీతాలు, కోలాటాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యకు చెందిన మహిళా సభ్యులు, భక్తులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మహానందిలో సూట్ రూమ్ నిర్మాణానికి 5.50లక్షల విరాళం



**మహానంది,ఆగస్టు 09 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న సూట్ రూమ్ ల నిర్మాణానికి దాత ముందుకు వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన యలమంచిలి నవీన్, నాగిని దంపతులు వసతి గృహనిర్మాణానికి 5,50,000 ఈవో శ్రీనివాస రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి,పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు.15లక్షల సూట్ రూమ్ నిర్మాణానికి దాత ముందస్తుగా ఈ నగదును అందజేసినట్లు తెలిపారు. దాత దంపతులను ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు, భక్తులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,నీలకంఠేశ్వర రాజు,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కామేశ్వరి అమ్మవారికి చీర సారే అందజేత



**మహానంది,ఆగస్టు 09 (నంది పత్రిక):–** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి నంద్యాలకు చెందిన వాసవి మహిళా మండలి సేవాసమితి సభ్యులు చీర సారే అందజేశారు. ఆషాడ మాసం పురస్కరించుకొని నంద్యాలకు చెందిన వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తాడువాయి ఇందుమతి ఆధ్వర్యంలో దాదాపు 80 మంది మహిళలు పాల్గొని చీర, సారేతో పాటు పిండి వంటలను సమర్పించారు.అలాగే స్వామివారికి, సీతారాముల వారికి వస్త్రాలను సమర్పించారు.నంది మండలంలో ఏర్పడిన నవనందులను దర్శించుకుంటు చీర సారేను భక్తి శ్రద్ధలతో సమర్పించారు.అంతకుముందు మహానంది క్షేత్రానికి చేరుకున్న వీరికి సూపరిండెంట్ శశిధర్ రెడ్డి,ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ లు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో శోభారాణి,సువర్ణా, రాధకుమారి,మనోహరి, సరిత, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# నంద్యాల నియోజకవర్గ కౌలు రైతులకు ఆర్థిక సహకారం అందించనున్న గోళ్ళ రాజేష్..

**నాడు మొంథతుఫాన్ వల్ల నష్టపోయి ప్రతి కౌలు రైతులకు అండగా 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు గోళ్ళ రాజేష్..**

**కౌలు రైతులకు అండగా ఇంకా మరెన్నో సహకారాలు అందించేందు ఎల్లప్పుడూ సిద్ధం.. గోళ్ళ రాజేష్**

**నంద్యాల నియోజకవర్గ కౌలు రైతులు తమ పేరును పట్టణంలోని గోళ్ళ రాజేష్ కార్యాలయంలో తమ పేరును నమోదు చేసుకోండి..**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 9 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గ కౌలు రైతులకు అండగా ఆర్థిక సహాయం అందించనున్న నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్..నంద్యాల నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నో రకాలుగా సేవ సహాయ,సహకారాలు,ఆర్థిక సహకారాలు అందిస్తూ వస్తున్నారు మన నంద్యాల వాసి గోళ్ళ రాజేష్ ఇది మన నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ విదితమేనని తెలియజేస్తు ఇటీవల కొంతమంది వ్యాపారులకు వడ్డీకి తెచ్చిన డబ్బుతో వ్యాపారాలను నిర్వహించలేక మందిని పడుతున్న వ్యాపారులకు 50,000వేల రూపాయలు వడ్డీలేని ఋణాలను అందించారు గోళ్ళ రాజేష్ వ్యాపారస్తులు తమపై నమ్మకంతో వడ్డీలేని ఋణాలు మంజూరు చేసిన గోళ్ళ రాజేష్ కీ వ్యాపారులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కౌలు రైతులను కూడా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగేందుకు కౌలు రైతులకు అండగా నిలిచారు మరొకసారి కౌలు రైతులకు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు గోళ్ళ రాజేష్ కావున నంద్యాల నియోజకవర్గ కౌలు రైతులందరూ కూడా గోళ్ళ రాజేష్ కార్యాలయంలో తమ పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్ట్ 10 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు.



# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి



**మహానంది,ఆగస్టు 09 (నంది పత్రిక ):–** మహానంది దేవస్థానం అభివృద్ధికి తమ శక్తి మేరకు పాటు పడతామని మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్ర మౌళీశ్వర రెడ్డితో పాటు, ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు.నూతనంగా ప్రమాణ స్వీకారోత్సవం చేసిన ధర్మకర్తల మండలి సభ్యులు ఆదివారం మొదటి సారిగా ఈవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమంతో పాటు ఆలయ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు.అంతకు ముందు శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.కమిటీ సభ్యులు చైర్మన్ గా నరాల చంద్ర మౌళీశ్వర రెడ్డిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన ఆలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు,సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,మహానంది మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచర్ల శివ శంకర చౌదరి,మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున శెట్టి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు లక్ష్మీ నారాయణ గౌడ్,కుంచెపు రమణ, తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది, ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ నవనంది నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం







### ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 09 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోనీ కోటవీధి మహానందిశ్వర స్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్ లో జరిగిన రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది మరియు ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ నవనంది 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2026-2027 సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది నూతన అధ్యక్షుడిగా ఆర్టీఎన్. పిహెచ్.ఎఫ్. వంకదార త్రివిక్రమ కుమార్ , కార్యదర్శిగా ఆర్టీఎన్. పిహెచ్.ఎఫ్. గుండా విజయ్ కుమార్ , మరియు కోశాధికారిగా ఆర్టీఎన్. పిహెచ్.ఎఫ్. బి. శివ ప్రసాద్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ నవనంది అధ్యక్షురాలిగా వంకదార గాయత్రి , కార్యదర్శిగా గుండా హారిక , కోశాధికారిగా అనురాధ బాధ్యతలు స్వీకరించారు. రోటరీ క్లబ్ ప్రమాణ స్వీకార అధికారిగా పిడిజి కందుకూరి శ్రీరామ మూర్తి వ్యవహరించగా, ఇన్నర్ విల్ క్లబ్ ప్రమాణ స్వీకార అధికారిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బి.వి. రత్నమ్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ సమాజ సేవే ధ్యేయంగా రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది మరియు ఇన్నర్ విల్ క్లబ్ సంస్థలు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.

నూతనంగా ఎన్నుకోబడిన బాధ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి నాయకత్వంలో నంద్యాల పట్టణంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, పేద ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రామలింగారెడ్డి, చిన్నపరెడ్డి, దండే దస్తగిరి, పడకల సుబ్రహ్మణ్యం, రామశేషు మరియు రోటరీ మరియు ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు, నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు.

# నేర నియంత్రణే లక్ష్యం.. అక్రమ మద్యంపై ఉక్కుపాదం!

### ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు గ్రామాలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు...

**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సూచనలతో ఆత్మకూరు మండల పరిధిలోని మూడు గ్రామాలలోపోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించా కృష్ణాపురం, వెంకటాపురం, పెద్దనంతాపురం గ్రామాల్లో నిర్వహించిన తనిఖీల్లో 15 క్వార్టర్ మద్యం సీసాలు (180 ఎం ఎల్ ) స్వాధీనం చేసుకుని, ఒకరిపై కేసు నమోదు చేశారు

**ప్రజలకు అవగాహన కార్యక్రమాలు** కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ల అనంతరం ఆయా ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ సందర్భంగా
మాదకద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలన
సైబర్ మోసాలపై అప్రమత్తత
ఆన్లైన్ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలు
బాల్య వివాహాల నివారణ
మహిళల భద్రత
రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు.
శక్తి యాప్ వినియోగం
అత్యవసర సమయంలో డయల్ 100/112 సేవలు
వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ మహేశ్వర్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో అభయ డే నిర్వహణ

**కోల్ కత్తా ఆర్.జి. కర్ ఆసుపత్రి సంఘటనలో మరణించిన మహిళా వైద్యురాలు జ్ఞాపకార్థం అభయ డేగా నిర్వహణ**

**దేశవ్యాప్తంగా జాతీయ గైనకాలజీ వైద్యుల సంఘం(ఫాగ్సి) ఆధ్వర్యంలో**

**విధి నిర్వహణలో ఉండే మహిళా వైద్య సిబ్బంది రక్షణ కోసం భద్రతా దినం గా నిర్వహణ**

**జాతీయ వైద్యుల రక్షణ చట్టం కావాలి.**

**ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది రక్షణ చట్టం కఠిన తరం చేయాలి: నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం విజ్ఞప్తి**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 9 ( నంది పత్రిక )** నంద్యాల ప్రసూతి ,స్త్రీ వ్యాధి వైద్యుల సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అభయ డే కార్యక్రమాన్ని సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ, కోశాధికారి డాక్టర్ సునీతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ 2024లో కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన మహిళా వైద్యురాలి హత్య ఘటన అనంతరం వైద్య సిబ్బంది భద్రతపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ ప్రారంభమైందన్నారు. ఆసుపత్రులలో వైద్యులు,నర్సులు, ఇతర ఆరోగ్య రక్షణ సిబ్బందిపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండించడంతో పాటు, విధులు నిర్వహించే సమయంలో వారికి భద్రత కల్పించాలనే ఉద్దేశంతో అభయ డేను దేశవ్యాప్తంగా జాతీయ గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవలు అందించే వైద్య సిబ్బంది భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వర్తించేలా సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై, సమాజంపై ఉందన్నారు. ఆరోగ్య సిబ్బందిపై హింసకు తావులేకుండా సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో వైద్య సిబ్బంది రక్షణ చట్టం సత్వరమే తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో వైద్యం పొందుతూ రోగి మరణించిన సందర్భంగా కానీ, ఏదైనా ఇబ్బంది తలెత్తిన సమయంలో రోగి బంధువులు ఫిర్యాదు చేసినప్పుడు పోలీసు శాఖ సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా అనుసరించాల్సిన నిర్దిష్ట విధివిధానాలు రూపొందించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని కోరారు. గైనకాలజీ వైద్యుల సొసైటీ కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి సమావేశంలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది 2008 రక్షణ చట్టాన్ని సవరించి, వైద్య సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడిన వారికి ఇప్పుడు ఉన్న రెండు సంవత్సరాల కారాగార శిక్షను ఏడు సంవత్సరాలకు పెంచి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడానికి అనువుగా కఠిన తరం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ రాణి, కోశాధికారి డాక్టర్ సునీత, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ నాగ రేఖ,డాక్టర్ అరుణ కుమారి,డాక్టర్ శిల్ప,డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ గింజుపల్లి అనూష పాల్గొన్నారు.




# సాహిత్య విమర్శకు విస్తృతాధ్యయనం అవసరం.



**బేతంచెర్ల ఆగస్టు 9( నంది పత్రిక ).** అనంతపురంలోని ఆర్.డీ.టీ. ఏకాలజీ సెంటర్ నందు రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన "సాహిత్య విమర్శ-పాఠశాల" వర్క్ షాప్ కు హాజరైన నంద్యాల జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు మరియు మోడల్ స్కూల్ గోరుమానుకొండ ప్రిన్సిపాల్ టి.మరియ దాస్ "ఆధునిక సాహిత్యం-విమర్శ- విభిన్న ధోరణలు" అనే అంశాలపై ఆదివారం ప్రసంగించారు. సాహిత్య విమర్శ అనేది లోతైన ప్రక్రియని, కవుల రచయితల యొక్క కవితా వస్తు అంతర్గత ఆలోచనలను బయటకు తీసి,సమాజానికి పరిచయం చేసే ఒక గొప్ప సంకల్పమని, రచయితలు మంచి సాహిత్య విమర్శను ఆహ్వానించడం ద్వారా మరిన్ని రచనలకు రూపకల్పన చేయవచ్చని, సమాజం లోని మానవ సంబంధాలను ప్రధాన వస్తువుగా తీసుకుని రాసే రచనలను అధ్యయనం చేసే రచయితలకు సాహిత్య విమర్శ ద్వారా విషయ నిర్దేశం చేయవచ్చని తెలియజేశారు. మార్క్సిస్టు సాహిత్య విమర్శ ద్వారా పీడిత సమాజానికి మేలు చేకూర్చవచ్చని గతి తార్కిక చారిత్రక భౌతిక వాదాలను సాహిత్య విమర్శలో ఉపయోగించడం ద్వారా ఆధునిక మానవుని అవసరాలను అర్థం చేసుకుని, నూతన రచనా శైలిని అనుసరించ వచ్చని తెలియజేశారు. వీక్షణం పత్రికా సంపాదకులు వేణుగోపాల్,కేంద్రసాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత, రాష్ట్ర అరసం కార్యదర్శి రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా మరియదాస్ ప్రశంసా పత్రాన్ని స్వీకరించడం జరిగింది.

# చౌడేశ్వరి దేవస్థానంకు విరాళం



**బనగానపల్లె ఆగష్టు 9నందిపత్రిక** నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు బెంగళూరు ( లక్ష్మి నారాయణ పురం ) వాస్తవ్యులు మహేష్ కుమార్ వారి ధర్మపత్ని మమత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు ఆదివారం రూ.50,000 చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

# శివపురం సంగమేశ్వరం లిఫ్టుల నీళ్లు వదలాలి

### - సిపిఎం, ఏపీ రైతు సంఘం




**కొత్తపల్లి - నంది పత్రిక. :** శివపురం సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల నీళ్లను వదిలి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ రాజశేఖర్ సిపిఎం మండల కార్యదర్శి ఎన్.స్వాములు డిమాండ్ చేశారు ఆదివారం సింగరాజు పల్లెలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు లేక మండలంలో చాలామంది రైతులు విత్తనాలు కూడా వేసుకోలేకపోయారు, కొంతమంది రైతులు సాగుచేసిన పంటలు కూడా ఎండిపోతున్నాయి ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు కృష్ణా నదికి నీళ్లు వచ్చి శ్రీశైలం జలాశయం నిండుతుంది పోతిరెడ్డిపాడు నుండి వెలుగోడు రిజర్వాయర్ కి, హంద్రీనీవాకి నీళ్లు వదిలారు, కనుచూపుమేరలో కృష్ణానది నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం తాగునీటి అవసరాలకే వాడుకోవాలని చెప్పటం సరైనది కాదన్నారు మండలంలో రైతులు ఇప్పటికే తీవ్రంగా నష్ట పోయారని, శివపురం సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల ద్వారా నీళ్లు వదిలితే ఎండుతున్న పంటలను కాపాడడమే కాకుండా, రైతులు మళ్లీ పంటలుసాగు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అందువల్ల వెంటనే శివపురం సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల ద్వారా రైతుల పంటలకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్ సంజీవరాయుడు సిపిఎం నాయకులు ఎన్ దాసు పి ఏసన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 నంది పత్రిక** ప్రపంచ ఆదివాసుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఆదివారం నాడు ఏ టి డబ్ల్యూ ఓ ఉసేని ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ అధ్యక్షతన ఘనంగ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆదివాసుల సంఘాల నాయకులు,చెంచు, సుగాలి, ఎరుకల, యానాది కుల సంఘాల వారు వేదిక పై ,హక్కుల పరిరక్షణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ,గురించి కలెక్టర్ కు తెలియ జేయడం జరిగింది. గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు డా.సి.గంగన్న మాట్లాడుతూ మన సంప్రదాయములను, గౌరవిస్తూ మన హక్కులను కాపాడాల్సిన భాద్యత మన అందరిది అని చెప్పినారు. కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తాను. అని తెలిపారు.ఈ కార్యక్రమంలో , పాణ్యం ,నెర్రవాడ, మహానంది, అహోబిలం ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో లంబాడి ,చెంచులు,సంప్రదాయ వస్త్రధారణ తో ,ఫోక్ డ్యాన్సు అలరించాయి, ఆకర్షించాయి.



# ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ

### - రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై జయ శేఖర్



**కొత్తపల్లి - నంది పత్రిక ;** మండల పరిధిలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన ఎలకంటి ఓబులేసుపై ఏప్రిల్ నెల 23 వ తేదిన పాతమాడుగులకు చెందిన చిన్న వెంకటస్వామి, పెద్దవెంకటస్వామి, రాజులు పొలం తగాదాలో దాడి చేసి గాయపరిచారు. ఈ విషయమై కొత్తపల్లి పోలీసు స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయింది. అయితే ఈ విషయమై ఓబులేసు ఇంకా కొంతమంది వ్యక్తులు తనపై దాడి చేశారని వారిపై కూడా కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమీన్ చైర్మను ఆశ్రయించాడు. దీంతో ఎస్సీ కమీషన్ చైర్మన్ ఆదేశాల మేరకు నంద్యాల అడినల్ ఎస్పీ ఖాధర్ భాషా ఆదివారం మాడుగుల వద్దగల సమస్యాత్మక పొలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఇరువర్గాలను పిలిపించి విచారించారు. సమస్య తలెత్తడానికి గల కారణాలను తెలుసుకున్నారు. సేకరించిన సమాచారాన్ని నివేధికలను ఎస్సీకమీషన్ చైర్మన్కు పంపుతామని ఆయన చెప్పారు. తదుపరి చర్యలు ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్లు ఉన్నారు.

# 20 ఏళ్ల కరెంట్ కష్టానికి ఫుల్‌స్టాప్..!

### ఎన్ఎండి ఫయాజ్ చొరవతో 3వ వార్డులో నూతన ట్రాన్స్‌ఫార్మర్



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 9 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం 3వ వార్డులో 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత 20 సంవత్సరాలుగా విద్యుత్ హెచ్చుతగ్గులు, లో-వోల్టేజ్, హై-వోల్టేజ్ సమస్యలతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కారణంగా ఇళ్లలో ఉపయోగించే విద్యుత్ పరికరాలు తరచూ చెడిపోవడంతో ప్రజలు ఆర్థికంగా కూడా నష్టపోయారు. ఈ సమస్యను రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ఫలితంగా 3వ వార్డులో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో 20 ఏళ్లుగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా 3వ వార్డు ఇంచార్జ్ ఇక్బాల్ , టీడీపీ ముఖ్య నాయకులు వార్డు ప్రజలు ఎన్ఎండి ఫయాజ్ కృతజ్ఞతలు తెలిపారు.



# కోవెలకుంట్ల లో ఇంటింటికి తెలుగుదేశం పాల్గొననున్న మంత్రి బీసి

కోవెలకుంట్లలో సోమవారం సాయంత్రం 4:30 కు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరగనున్నట్లు మంత్రి కార్యాలయం ఆదివారం తెలిపారు. కార్యక్రమం లో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమం పై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తారని తెలిపారు.అనంతరం పట్టణంలోని పలు కాలనీల్లో నూతనంగా నిర్మించిన పలు సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొంటారని ఈ కార్యక్రమానికి కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# గిరిజనుల సంక్షేమం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత







## తాగునీరు, గృహ వసతి, విద్య, ఉపాధి సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు

## గిరిజన యువత ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధితో స్వయం సాధికారత సాధించాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 09(నంది పత్రిక):–** గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా 46 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేయడంతో పాటు, ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజనుల విజ్ఞప్తి మేరకు అమ్మవారి ఆలయం, కొత్త ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు పాత పాఠశాల భవనాన్ని నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అందించే పథకాలు, సేవలు అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**గిరిజన విద్యకు అత్యంత ప్రాధాన్యత** : గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి కెరీర్‌ను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏ విభాగంలో డిగ్రీ పూర్తి చేసినా పోటీ పరీక్షలకు హాజరయ్యే అవకాశాలు లభిస్తాయని, అందువల్ల విద్యార్థులు డిగ్రీ విద్యను పూర్తి చేయడంతో పాటు నిరంతర సాధన, క్రమశిక్షణతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలను చదవడమే కాకుండా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, కొమరం భీమ్, బిర్సా ముండా వంటి మహనీయుల జీవితాలను తెలుసుకుని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఆటలు, పాటలు, పుస్తక పఠనం, లైఫ్ స్కిల్స్ వంటి పాఠ్యేతర కార్యకలాపాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని, తద్వారా నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లాలోని 9 ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 13 ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం, డెప్యుటేషన్ల రద్దు, మౌలిక వసతుల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. తరగతి గదులు, వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పాఠశాలల వారీగా గుర్తించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. అన్ని ఆశ్రమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు గతంలోనే ప్రాధాన్యత ఇచ్చామని, అనేక చోట్ల పనులు పూర్తయ్యాయని లేదా తుది దశలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను సాధించాలని, బాల్య వివాహాల వైపు దృష్టి మళ్లించకుండా విద్య, ఉద్యోగం, స్వయం సాధికారతపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.

**తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం, దీర్ఘకాలిక పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తీవ్రతరం కాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటికి తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. నీటి కొరత దృష్ట్యా రైతులు అధిక నీటి అవసరం కలిగిన వరి వంటి పంటల సాగుకు దూరంగా ఉండాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న సుమారు 40 గ్రామాలను గుర్తించి, నీటి ఎద్దడి నివారణ పనులకు ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎల్.కె. తండా, సుగాలి మెట్ట తదితర ప్రాంతాల్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.

**గిరిజన భవన్‌కు స్థల పరిశీలన** : జిల్లా కేంద్రంలో గిరిజన భవన్ ఏర్పాటు చేయాలన్న గిరిజన సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నంద్యాల పట్టణ పరిధిలో ప్రభుత్వ భూమి లభ్యత పరిమితంగా ఉండటం, అందుబాటులో ఉన్న కొన్ని భూములు నీటి వనరులకు సంబంధించినవి కావడంతో న్యాయస్థానాల మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉందని తెలిపారు. అందువల్ల నంద్యాల రూరల్, పాణ్యం రూరల్, మహానంది తదితర పట్టణానికి సమీప ప్రాంతాల్లో అనువైన స్థలాన్ని పరిశీలించి గిరిజన భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. శ్రీశైలంలోని మూసివేసిన ఎస్టీ హాస్టల్ భవనాన్ని స్వయంగా పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టి నిబంధనల మేరకు తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

**గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు**

గిరిజన మహిళలు తయారు చేసే వెదురు బుట్టలు, ఆభరణాలు, ఆకులతో తయారు చేసే విస్తరాకులు, కప్పులు, తేనె తదితర ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే వారికి స్థిరమైన ఆదాయం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద వెదురుతో ప్రత్యేకంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అక్కడ ప్రదర్శించి నేరుగా విక్రయించడంతో పాటు బల్క్ ఆర్డర్లు పొందేలా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సదుపాయం త్వరలో అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

**చెంచు, పీవీటీజీ కుటుంబాలకు గృహ నిర్మాణానికి ప్రోత్సాహం**

ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత మెరుగైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. పీఎం జన్మన్ పథకం కింద బైర్లూటీ, పాణ్యం కాలనీ, శ్రీశైలం మేకలబండ తదితర ప్రాంతాల్లో సుమారు 570 ఇళ్లు మంజూరయ్యాయని వెల్లడించారు. అర్హులైన పీవీటీజీ కుటుంబాలకు గృహ నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఆర్థిక సహాయం అందుతుందని, మిగిలిన లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించేలా అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.

**భూ సమస్యల పరిష్కారానికి చర్యలు** : రీ–సర్వే, డాటెడ్ ల్యాండ్స్, 22–ఏ తదితర భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రతి చిన్న సమస్య కోసం జిల్లా స్థాయి అధికారుల వరకు రావాల్సిన అవసరం లేకుండా ఆర్‌డీఓ స్థాయిలోనే ఎక్కువ సమస్యలు పరిష్కారమయ్యేలా నిబంధనల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, పాస్‌బుక్‌లకు సంబంధించి వారసులకు ఎదురవుతున్న సమస్యలను ఐటీడీఏ ద్వారా పరిష్కరించి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెంచు లక్ష్మిగూడెం వద్ద మిగిలిన 17 ఎకరాల భూమికి ఆర్ ఓ ఎఫ్ ఓ పట్టాలు, బోర్లు మంజూరు చేసి ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం అందించినట్లు వివరించారు. నాగార్జునసాగర్ – శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. అటవీ సంరక్షణకు సంబంధించిన నిబంధనలను ప్రజలు, అధికారులు సమష్టిగా పాటించాలని సూచించారు. చెంచు, ఇతర గిరిజన కుటుంబాలకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, ఐటీడీఏ ద్వారా అవసరమైన సహాయం, మార్గదర్శకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఐటీడీఏకు సంబంధించిన పాత ఫిర్యాదులు, విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం మరింత మెరుగుపరచేందుకు ముగ్గురు డీఎఫ్ఓలతో త్వరలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో స్మశాన వాటికలకు స్థల సమస్యను పరిష్కరించేందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి, హిల్ పొరంబోకు భూములను పరిశీలించి అవసరమైన చోట్ల స్థానిక సంస్థలకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్మశాన వాటికలకు వెళ్లే మార్గంలో వాగులు దాటాల్సి వస్తున్న ప్రాంతాల్లో అవసరమైన వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలో వారి ప్రతిభ, ఉత్సాహం, భావ వ్యక్తీకరణను ప్రశంసిస్తూ, వారికి శిక్షణ అందించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి, సోషల్ వెల్ఫేర్ డిడి, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 09(నంది పత్రిక):–** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో నేడు (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా కార్యక్రమంలో సమర్పించవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# బి. నాగిరెడ్డి పల్లెలో ఘనంగా బోనాల పూజ



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 09 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని బి. నాగిరెడ్డి పల్లె గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల పూజా కార్యక్రమాన్ని గ్రామస్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. భావితరాలకు మన సంప్రదాయాలను పరిచయం చేయడంతో పాటు, సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ వేడుకను జరుపుకున్నట్లు వారు తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అలాగే పాడిపంటలు వృద్ధి చెంది, సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామ పెద్దలు వెల్లడించారు.

# నేడు కోవెలకుంట్ల లో సిపిఎం ధర్నా రాస్తారోకో

**కోవెలకుంట్ల ఆగష్టు 9నందిపత్రిక** భారత కమ్యూనిస్ట్ పార్టీ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ల సాధన కోసం ఇచ్చిన జైల్ భరో పిలుపు కార్యక్రమం లో భాగంగా సోమవారం సీపీఎం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోవెలకుంట్ల లో ధర్నా, రాస్తారోకో నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

# అరుదైన వైద్యుని ప్రతిభకు' పట్టం'

## పోచమరెడ్డిరవీంద్రనాథ్‌రెడ్డి



కడప జిల్లా పాత గిరప్పల్లె అనే పల్లెటూరులో పుట్టిన వెన్నపూస మారుతి శంకర్ రెడ్డి అరుదైన క్యాన్సర్ శస్త్ర వైద్య నిపుణులుగా అంతర్జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం అభినందనీయమని కమలాపురం మాజీ శాసనసభ్యులు పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. యునైటెడ్ కింగ్డమ్( బ్రిటిష్ )చర్చిల్ హౌస్ వెస్ట్ మినిస్టర్ లండన్ ( ఇంగ్లాండ్ ) హారో వెస్ట్ పార్లమెంట్ సభ్యులు గారెత్ థామస్ ఎంపీ గారితో ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ హెల్త్ అవార్డు2026 స్వీకరించిన సందర్భంగా డాక్టర్ వీ ఎం శంకర్ రెడ్డి కి కల్లూరు విజయానంద రెడ్డి పర్యవేక్షణ లో ఆదివారం హెచ్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సత్కారం ఘనంగా చేశారు. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఒక మంచి వైద్యుడిగానే కాకుండా సామాజిక బాధ్యత గల పౌరునిగా సమాజ అభివృద్ధికి కృషి చేయడం అతని గొప్పతనానికి నిదర్శనం అన్నారు. ప్రముఖ నటులు శివకృష్ణ మాట్లాడుతూ శంకర్ రెడ్డి గొప్ప డాక్టర్ గా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నా వినయం,విధేయత ఆయన ఆభరణాలన్నారు. సభాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి, న్యూఢిల్లీలో డి ఎన్ బి జనరల్ సర్జన్ , పూణేలో సర్జికల్ అంకాలజీ చేసి లాప్రోస్కోపీ మరియు రోబో టెక్ శిక్షణ పొందారని, హైదరాబాదు, భీమవరంలలో పనిచేశారని, ఆయన కడప సన్రైజ్, హైదరాబాదు విజేత, అర్బన్ వైద్యశాలల స్థాపనకు కృషి చేశారన్నారు. పసుపులేటి శంకర్ ప్రసంగిస్తూ ఆయన కృషికి ప్రతిఫలంగా టైమ్స్ నౌ హెల్త్ కేర్ అవార్డు, వైద్య సేవా రత్న, బిగ్ ఇంపాక్ట్ అవార్డు, భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ అవార్డు మొదలైన ఎన్నో సత్కారాలు అందుకున్నారన్నారు. డాక్టర్ పుత్తా బాలిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో శంకర్ రెడ్డి వైద్య రంగంలో విస్తృతమైన పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. కల్లూరు విజయానంద రెడ్డి ప్రసంగిస్తూ శంకర్ రెడ్డి సామాజిక కార్యక్రమాల్లో ముందుంటారని, ఆయన ఆధ్వర్యంలో ఎన్నో దేవాలయాలు నిర్మించబడ్డాయని, మరెంతో మంది విద్యార్థులను ఉచితంగా చదివిస్తున్నారని, మారుమూల ప్రాంతాలకు వెళ్లి ఉచితంగా సర్జరీలు చేస్తుంటారన్నారు. రాజోలు వీరారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో శంకర్ రెడ్డి విలువైన ఉపన్యాసాలు ఇచ్చారని, వర్క్ షాప్ లు నిర్వహించారని అన్నారు. తదనంతరం వెన్నపూస మారుతి శంకర్ రెడ్డి దంపతులను, వైద్యులు,ఆత్మీయులు, బంధువులు,మిత్రులు, సన్నిహితులు ఘనంగా సన్మానించారు. శంకర్ రెడ్డి గారు స్పందిస్తూ నేను పుట్టిన సొంత గడ్డపై నాకు ఇంత గొప్పసన్మానం ఎంతో ఆనందాన్ని,సంతోషాన్ని కలుగజేసింది అన్నారు. డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో సోమ కళానాథరెడ్డి, వారణాసి శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నర్రెడ్డి సునీతమ్మ కు 'వివేకా' కేసు కన్నా వై.ఎస్ కుటుంబాన్ని దెబ్బ తీసేందుకే ప్రాధాన్యత.

## 'వివేకా'ను తనే స్వయంగా చంపానంటున్న దస్తగిరికి బెయిల్ పిటీషన్ ను ఎందుకు అడ్డు కోలేదు.

## నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి చెప్పేంతవరకు 'వివేకా' చనిపోయిన విషయమే తెలియని అవినాష్ ముద్దాయా?

## రాష్ట్రపతికి లేఖ వ్రాసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కావు సునీతమ్మా.

## నర్రెడ్డి సునీతమ్మపై విరుచుక పడ్డ వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం.




**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 10** చాపాడు మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి కుమార్తె డా॥ నర్రెడ్డి సునీతమ్మ కు తన తండ్రి 'వివేకా' హత్యకేసులో వాస్తవాలను వెలికి తీయడం కన్నా వై.ఎస్. జగన్, వై.ఎస్.అవినాష్, వై.ఎస్. కుటుంబాన్ని దెబ్బతీయడానికి,విషం చిమ్మడానికే అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి,కమలాపురం నియోజక వర్గం పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. చాపాడు లో ఆదివారం సాయత్రం రెడ్యం విలేకరుల తో మాట్లాడుతూ సీబీఐ విచారణ పూర్తి అయ్యిందని, ఛార్జ్ షీట్ కూడా వేశామని సీబీఐ ఉన్నతాధికారులు ఒకవైపు,వై.ఎస్. జగన్, వై.ఎస్.భారతమ్మ లకు 'వివేకా' హత్య కేసులో అసలు సంబంధమే లేదని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోవైపు స్పష్టంగా చెప్పినప్పటికీ వచ్చే ఎన్నికల వరకు 'వివేక' హత్య కేసును తెలుగు టి.వి.సీరియల్ లా పొడిగించి రాజకీయంగా వై.ఎస్.జగన్ కుటుంబాన్ని దెబ్బతీసేందుకు, సునీతమ్మ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కు లేఖ వ్రాశారని ఆయన విశదీకరించారు.నిజంగా సునీతమ్మ కు 'వివేకా' కేసులో అసలు హంతకులను వెలికితీసి శిక్షించాలని ఉందో? లేక పోతే రాజకీయ రంగు పులిమి వై.ఎస్. కుటుంబాన్ని దెబ్బతీసేందుకు వై.ఎస్.జగన్ ప్రత్యర్థి లతో చేతులు కలిపారో?చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. 'వివేకా' హత్యకేసులో సునీతమ్మకు నిజంగా చిత్తశుద్ధి ఉంటె 'వివేకా' ను తనే స్వయంగా చంపానని చెబుతున్న డ్రైవర్ షేక్ దస్తగిరి ముందస్తు బెయిల్ ను వ్యతిరేకిస్తూ ఎందుకు కౌంటర్ వేయలేదో? చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కానీ... ఎన్నికల్లో మాత్రం పీసీసి చీఫ్ షర్మిలమ్మ తో కలసి సునీతమ్మ వై.ఎస్.జగన్ కుటుంబాన్ని దెబ్బతీసేందుకు ఏమి ఆశించి విషం చిమ్మారో ? రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.'వివేకా' కేసుల కోసం సునీతమ్మ పెట్టిన,దస్తగిరి కేసుల కోసం పెట్టుకున్న, చంద్రబాబు కేసులు వాదిస్తున్న ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూద్ర నే అందరికీ ఒకే న్యాయవాది అని దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి తిరుమల వెంకటేశా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. 'వివేకా' చనిపోయినప్పుడు 'వివేకా' రాసినట్లు చెబుతున్న లెటర్ ను 'వివేకా' పి. ఎ. మూలె కృష్ణా రెడ్డికి చెప్పి లెటర్ ను బైట పెట్టకుండా దాచి ఉంచాలని సునీతమ్మ భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎందుకు చెప్పారో? చెప్పాలని డిమాండ్ చేస్తూ ఇదే ఈ కేసులో కీలకమైన సాక్ష్యమని ఆయన తేల్చి చెప్పారు.'వివేకా' కు స్వయంగా భావమరిది అయిన నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి చెప్పేంత వరకు కడప ఎంపి వై.ఎస్. అవినాష్ రెడ్డికి 'వివేకా' హత్య విషయం తెలియదని అలాంటి వ్యక్తి 'వివేకా! కేసులో ముద్దాయి కావడం దురదృష్టకరం, భాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు.వాస్తవాలను మరుగున పరిచి,అవాస్తవాలతో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు లేఖ వ్రాసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కావన్న నగ్న సత్యాన్ని సునీతమ్మ గ్రహించి మసలుకోవాలని రెడ్యం హితవు పలికారు.ఈ విలేకరుల సమావేశం లో వైఎస్సార్ సిపీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి గూడూరు మహమ్మద్ దస్తగిరి, సోమాపురం మాజీ సర్పంచ్,దిశా జిల్లా కమిటి మాజీ సభ్యుడు యర్రగుడి శ్రీనివాసలరెడ్డి, చీపాడు మాజీ ఎంపీటీసి దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ టీడీపీ: 14 రోజుల్లో 40 లక్షల గడపలు.. మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా వివరించే ఈ కార్యక్రమం ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. గడిచిన 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు 40.74 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలుసుకుని రికార్డు సృష్టించాయి. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.53 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును, ఇతర సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# సీమలో.. నీరు ఉన్నా.. నీటి కష్టాలే..







**నంద్యాల బ్యూరో, ఆగష్టు09(నంది పత్రిక):-** ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల కారణంగా అలమట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు నిండి పొంగి పారుతున్నాయి. జూరాల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం దిగువ ఉన్న శ్రీశైలం జలాశయానికి చేరుకున్నాయు. నిన్నటిదాకా 40వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఆదివారం నాటికి లక్ష పదివేలకు చేరుకుంది. ఈ వరద ప్రవాహం మరింత పెరిగి రెండు లక్షల క్యూసెక్కులకు చేరుకొనే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో నీటిమట్టం 825అడుగులు ఉంది. ఇదే ప్రవాహంలో మరో 10 రోజుల కొనసాగితే శ్రీశైలం జలాశయం నిండె ఆవకాశాలు ఉన్నాయి. సహజంగానే ఈ పరిమాణం సీమ రైతుల్లో ఆశలు రేకెత్తిస్తుంది.

**ఎల్ నినో ప్రభావం :** ఎల్నినో ప్రభావంతో జూన్, జులై నెలల్లో వర్షాలు అక్కడక్కడ నామమాత్రంగాను కురిశాయి. వర్షపాత లోటు అధికంగానే ఉంది. దీంతో ఖరీఫ్ పంటలు సాగుకు నోచుకోలేదు. ఎటుచూసినా బీడు పొలాలే దర్శనమిస్తున్నాయి. రానున్న రోజుల్లో కూడా తీవ్ర వర్షా భావ పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని కొన్ని మండలాల్లో పలు గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. పలు గ్రామాల్లో తాగునీరు రవాణా, వ్యవసాయ బోరు బావులను అద్దెకు తీసుకోవడం వంటి చర్యలు జిల్లా యంత్రాంగం చేపట్టింది. ఈ పరిస్థితి మరిన్ని మండలాలకు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని ఆర్డబ్ల్యు ఎస్ అధికారులు అంచనా వేస్తున్నారు. భూగర్భజల మట్టం క్రమేపీ తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తున్న అంశం. ఈ పరిస్థితుల్లో శ్రీశైలానికి వరద నీరు పోటె త్తడం వల్ల తాగునీరు, ఆరుతడి పంటల సాగుకు అవ కాశం ఉంటుందని రైతులు భావిస్తున్నారు.

**865 అడుగుల తర్వాతే విద్యుత్ ఉత్పాదన** : 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శ్రీశైలం జలాశయం విద్యుత్ ఉత్పాదన చేసే ప్రాజెక్టు కాదని, బహుళార్థ సాధక ప్రాజెక్టు అంటూ ప్రభుత్వ పరంగా ప్రకటన చేశారు. అప్పటి నుంచి శ్రీశైలం బహుళార్థ సాధక ప్రాజెక్టుగానే కొనసాగుతోంది. తొలుత ఈ ప్రాజెక్టు నీటిని సాగు అవసరాలకే వినియోగించాలి. ఆ తర్వాతే విద్యుత్ ఉత్పాదన చేపట్టాలి. కరువు పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన సందర్భాల్లో తొలుత తాగునీటి అవసరాలను తీర్చాల్సిఉంటుంది. వీటన్నింటి తర్వాతే పరిశ్రమలకు నీరివ్వాలని ప్రభుత్వం ప్రాధాన్యతలను నిర్ణయించింది. ఈ నేపథ్యంలో శ్రీశైలం జలాశయంలో 865 అడుగులకు నీటిమట్టం చేరే వరకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పాదన చేపట్టకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఎందుకంటే శ్రీశైలం ఎడమగట్టు కాలువ వద్ద విద్యుత్ ఉత్పాదన చేపడితే వచ్చిన నీరు వచ్చినట్లే కిందికి వెళ్ళిపోతుంది. ఇందువల్ల నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ తాగు, సాగునీటి అవసరాలు నెరవేరవు. అందుకే శ్రీశైలంలో 865 అడుగుల నీటిమట్టాన్ని నిర్వహించాలని, ఆపైన వచ్చే నీటిని ఆధారంగా చేసుకుని మాత్రమే విద్యుత్ ఉత్పాదన చేపట్టాలని రాయలసీమ రైతాంగం కోరుతోంది. విద్యుత్ ఉత్పాదన ద్వారా నాగార్జున సాగర్ కు, అదే సమయంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యు లేటర్ ద్వారా వెలుగోడు, బ్రహ్మంగారిమఠం, గోరకల్లు, అవుకు, గండికోట రిజర్వాయర్లకు నీటిని మళ్లించాల్సిన అవసరం ఉందని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 2000 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తోంది. రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం కూడా మల్లేల ఎత్తిపోతల పథకం ద్వారా శ్రీశైలం నీటిని హంద్రీనీవాకు లిఫ్ట్ చేస్తే నంద్యాల జిల్లా తో పాటు కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఈ సమయం లో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

**' సీమ' ఎత్తిపోతలు పూర్తి చేసి ఉంటే...** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉంటే శ్రీశైలంలో 800 అడు గుల నీటిమట్టం నుంచే రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఇప్పటికే అంది ఉండేది. కానీ కొన్ని రాజకీయ కారణాల వలన అటకెక్కించారు. ఎల్ నినో లాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు సీమఎత్తిపోతల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉండేదని రైతులు అంటున్నారు.

**'సీమ' ప్రాజెక్టులకు నీరు ఇవ్వాలి.. -బొజ్జా. దశరథరామిరెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన**



రాయలసీమలో 90 శాతం వర్షాధారంపై పంటలు సాగు చేస్తారు. ఎల్నినో పరిస్థితులు ఏర్పడ్డాయి గనుక జూన్, జులైలో వర్షాలు రాక సీజన్ ముగిసింది. ఒకవేళ అక్టోబరులో తుఫాన్లు సంభవిస్తే మెట్ట ప్రాంతాల్లో శనగ తదితర పంటలు సాగు చేసుకోవడానికి వీలుంటుంది. ఇక మిగిలిన పది శాతం భూమికి ప్రాజెక్టుల కింద నీటిపారుదల సౌకర్యం ఉంది. శ్రీశైలంలో 865 అడుగుల నీటిమట్టాన్ని నిర్వహించడం ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు సాగునీరు అందించాలి. ఖరీఫ్ కాకపోయినా రబీలోనైనా పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**కరువు ప్రాంత అవసరాలు తీర్చాలి.. రంగా నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి :** ఎలినినో పరిస్థితుల వల్ల రాయలసీమలో కరువు విలయతాండవం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు తీర్చేందుకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రస్తుతం శ్రీశైలానికి వరద ప్రవాహం వస్తోంది. కనుక 854 అడుగుల నీటిమట్టాన్ని నిర్వహించాలి. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసిఉంటే ఈ దుస్థితి తలెత్తేది కాదు.



## యాదావిధిగా నేడు (ఆగస్టు10న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాల లో ప్రజా సమస్య ల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగస్టు9 నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంఆగస్టు 10వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారులి. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చుని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చుని సూచించారు. క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి మిమ్మల్ని సంప్రది స్తారని అన్నారు. నడవలేని వారు, మంచానికే పరిమి తమైన వారు, తీవ్రమైన అనారో గ్యంతో బాధపడు తున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియ జేయవచ్చుని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కా రానికి తక్షణ చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కోసు కన్నయ్య దొర సేవలు సమాజానికి అవసరం

### ఆర్టీసీ సూపరింటెండెంట్ కోసు కన్నయ్య దొర పదవీ విరమణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

### రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో ఉద్యోగుల పదవీ విరమణలు కేవలం వారి ఉద్యోగ జీవితానికి మాత్రమే నని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఆర్టీసీ సంస్థలో సూపరింటెండెంట్ గా సేవలందించి పదవీ విరమణ పొందిన కోసు కన్నయ్య దొర పదవీ విరమణ సన్మానసభను ఆదివారం జగ్గంపాలెంలో కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైనా ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో సేవలు విరమణ లు యాదృచ్ఛికమే అన్నారు. ఇప్పటి వరకు సేవలందించిన మాతృ సంస్థకు ఎంత మమకారంతో పనిచేశారో ఇకమీదట సామాజిక సృహతో పనిచేయాలని సూచించారు. విశ్రాంత జీవితం సుఖసంతోషాలతో మంచిగా జీవించాలని కోరారు. ఇకమీదట కూడా ఒక బాధ్యతాయుతంగా సమాజానికి సేవచేసే అవకాశం ఉందన్నారు. ఉద్యోగులే కాకుండా , విశ్రాంత ఉద్యోగులు కూడా కేవలం వారి కుటుంబాలకు, వ్యక్తిగత జీవితాలకే ప్రాధాన్యత ఇస్తూనే సమాజానికి కూడా సేవలు అందించాలన్నారు.

**అనంతరం ఆమె శాలువ కప్పి , పుష్పగుచ్ఛం అందించి శుభాలుతెలిపారు.**

ఈ సందర్భంగా ఆయనతో పాటు కలిసి పనిచేసిన సహచర ఉద్యోగులు మరియు గ్రామస్తులు కన్నయ్య దొర విధి నిర్వహణలో అంకితభావంతో చేసిన సేవల్ని కొనియాడారు.

**తెదేపా తీర్థం పుచ్చుకున్న కోసు కన్నయ్య దొర**తెదేపా కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పనిచేసే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం మండలం జగ్గంపాలెం గ్రామంలో ఆదివారం ఆమె మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి సౌజన్యంలో రెండేళ్ళ నమ్మకం , సంక్షేమం అభివృద్ధిపై" ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల ాజ లో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన కోసు కన్నయ్య దొర తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నచ్చి తెదేపా పార్టీలో జాయిన్ అయ్యారు. ఆయనకు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో క్షేత్ర స్థాయిలో స్థానిక నాయకత్వం నుండి అందరితో సఖ్యతగా ఉండాలని సూచించారు. పార్టీలో అందరితో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. పార్టీలో కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. మంచిగా సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి సొసైటీ అధ్యక్షుడు పాము అర్జున్, ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్, క్లస్టర్ ఇంచార్జ్ దుమ్ముల భాను ప్రసాద్, రాష్ట్ర రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, టీఎన్ఎస్ఎఫ్ ప్రతినిధి ముచ్చకర్ల శివ, బేకం సురేష్, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ , కె.పోసమ్మ, కారం సురేష్ బాబు, జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ వసతి గృహాలలో విద్య ను అభ్యసించే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.



### ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు.

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** ప్రపంచ ఆదివాసీ దినోత్సవము సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని వశిష్ఠ సమావేశ మందిరంలో ఆదివాసీల హక్కులు, సంస్కృతి పరిరక్షణకు పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ స్ఫూర్తిదాయకం గా ఆయన చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, కలెక్టరేట్ ఏవో ఏ వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. పుష్పరాణి, గిరిజన సంక్షేమ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహాలు లోని విద్యార్థులు, గిరిజన సంక్షేమ నాయకులతో సమావేశమై మాట్లాడుతూ గిరిజన సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థులు విద్య పట్ల ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ గిరిజన విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆదివాసీల విద్యా, సామాజిక, ఆర్థిక సంక్షేమానికి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ వారి పురోగతికి నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.ఆదివాసీల విశిష్ట సంస్కృతి, భాషలు, సాంప్రదాయాలను గౌరవిస్తూ, వారి హక్కులను పరిరక్షించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గిరిజన విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో రాణించాలని హితవు పలికారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. తాము సాధించిన విజయాలతో ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచార వ్యవహారాలు ఎంతో విశిష్టమైనవని అన్నారు. వాటిని పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సమాజంలో గిరిజనులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. ఎక్కువగా వృత్తివిద్య కోర్సులు వైపు మొగ్గ చూపి వాటిని అభ్యసిస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరితన పొందగలుగుతారని అన్నారు. గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలు, వసతిగృహాలు, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ని ఆధార్, రేషన్ కార్డు లేని గిరిజనులకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనుల హక్కులు, వారి అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాలు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు, గిరిజన నాయకులు, అధికారులు, సిబ్బంది ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ఎ. వెంకటేశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. పుష్పరాణి, జిల్లా ప్రోగ్రామింగ్ మేనేజర్ ఎ. శ్యాం, గిరిజన నాయకులు సాలా మల్లేశ్వరరావు, కుతాడి శ్రీనివాసరావు, మేకల ఏడుకొండలు, వసతిగృహ సంక్షేమ అధికారులు, వసతిగృహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మారుతి సుజుకి దూకుడు.. వచ్చే ఐదేళ్లలో 7 కొత్త ఎస్‌యూవీలు

భారత ఆటోమొబైల్ రంగంలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి, తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకునేందుకు భారీ ప్రణాళికలతో ముందుకు వస్తోంది. మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, రాబోయే ఐదారు సంవత్సరాల్లో ఏకంగా 7 కొత్త స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్స్ (ఎస్‌యూవీ)ను మార్కెట్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. దీంతో పాటు, పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేందుకు ఇప్పటికే ఉత్పత్తి సామర్థ్యాన్ని 5 లక్షల యూనిట్ల మేర పెంచుకున్నట్లు వెల్లడించింది.సంస్థ 2025-26 వార్షిక నివేదికలో ఈ వివరాలను పొందుపరిచింది. మధ్యకాలిక వృద్ధిపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అందుకే ఉత్పత్తి సామర్థ్యాన్ని వేగవంతంగా విస్తరించామని కంపెనీ ఎండీ, సీఈఓ హిసాషి టేకుచి తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలోనే 5 లక్షల యూనిట్ల అదనపు తయారీ సామర్థ్యాన్ని జోడించామని ఆయన వివరించారు. ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త మోడళ్లను పరిచయం చేయనున్నట్లు స్పష్టం చేశారు. కంపెనీ ఛైర్మన్ ఆర్.సి. భార్గవ భారత కార్ల మార్కెట్ భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేశారు. 2030-31 ఆర్థిక సంవత్సరం నాటికి దేశీయ ప్యాసింజర్ కార్ల పరిశ్రమ 6.1 - 6.3 మిలియన్ యూనిట్లకు చేరుకుంటుందని ఆయన అంచనా వేశారు. ముఖ్యంగా, గత ఐదేళ్లతో పోలిస్తే చిన్న కార్ల సెగ్మెంట్ కూడా గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మారుతీ సుజుకి ఇటీవల అద్భుతమైన పనితీరును కనబరిచింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా 24.22 లక్షల వాహనాలను విక్రయించి రికార్డు సృష్టించింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఒక పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చెయ్యాలి.





## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

## రాష్ట్ర మంత్రితో పాటు ఎమ్మెల్యేలు డా.కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు

## జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ

**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** ఈ నెల 10తేదీ (రేపు) సోమవారం కలిదిండి మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న "మీభూమి –మీహక్కు" రాజముద్రతతో పొందుపరిచిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించి, విజయవంతం చెయ్యాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులకు ఆదేశించారు. ఆదివారం కలిదిండి ప్రభుత్వ జూనియర్ కాలేజీ హెలిప్యాడ్, ప్రజావేదిక, తహశీల్దారు కార్యాలయం, క్యాడరు సమావేశం, ట్రాన్స్‌పోర్ట్, భోజనాలు, పార్కింగు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలుసూచనలు చేశారు. మంత్రితోపాటు ఎమ్మెల్యేలు డా.కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వర రావు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ లు పాల్గొన్నారు. అనంతరం అగ్రికల్చర్ మార్కెటు కమిటీ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటనపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు, వైద్య సదుపాయాలు తదితర అంశాలుపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. సంబంధిత శాఖలు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పర్యటన సజావుగా జరిగేలా అవసరమైన అన్నిచర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తిచెయ్యాలని ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెనువెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటనను ఒక పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టామని అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమకు జరిగిన లబ్దిని తెలియజెయ్యాలని, అభిమానం, ఆనందంతో ఘనస్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమానికి మరింత ఊతం లభిస్తుందని, ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు అధికారులు, మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ, మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మాజీ పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొత్త నాగబాబు, ప్రజా ప్రతినిధులు, నియోజవర్గ ప్రముఖులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు...







# రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో బాధితుడికి 15 వేలు ఆర్థిక సహాయం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం జి. జమ్మలదిన్నె గ్రామానికి చెందిన రజక రంగయ్య కు అనారోగ్యంతో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో నంద్యాల ఉదయానంద హాస్పిటల్ లో చేర్పించడం జరిగినది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న రజక రంగయ్యకు సమాచారం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు తరపున అన్నెం.చంద్రశేఖర్ రెడ్డిబాచ్చాపురం శేఖర్ రెడ్డి రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అవసరాల కోసం రూ 15 వేల రూపాయలు రోటరీ క్లబ్ తరపున అన్నెం చంద్రశేఖర్ రెడ్డి ద్వారా అందజేయడం బాధితునికి అందజేశారు అన్నెం చంద్రశేఖర్ రెడ్డి రోటరీ కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పిచ్చుల మల్లేశ్వర్ రెడ్డి, నిచ్చెన మెట్ల రామయ్య పాల్గొన్నారు

# 10 తేదీ ఉదయం సోమవారం ఏలూరు జిల్లాలో సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనున్న సీఎం చంద్రబాబు నాయుడు



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 9 నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 10వ తేదీన ఏలూరు జిల్లాలోని కలిదిండి లో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈనెల 9వ తేదీ ఉదయం 10. 30 ని.లకు గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి 10. 45 ని.లకు కలిదిండిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకుంటారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను కలిసిన అనంతరం 11 గంటలకు కలిదిండి తహసీల్దార్ కార్యాలయంనకు చేరుకుని, రైతులతో మాట్లాడతారు. అనంతరం 11.45 ని.లకు తహసీల్దార్ కార్యాలయం నుండి బయలుదేరి కలిదిండిలోని పాత పోస్ట్ ఆఫీస్ వెనుకగల ప్రదేశంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక కార్యక్రమానికి చేరుకొని మధ్యాహ్నం 2. 05 ని.ల వరకు ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2. 55 ని.లకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు చేరుకొని పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు. సాయంత్రం 4. 25 ని.లకు మార్కెట్ యార్డ్ నుండి బయలుదేరి, 4. 35 ని.లకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు చేరుకుంటారు. 4. 40 ని.లకు కలిదిండి నుండి హెలికాప్టర్ లో ఉండవల్లి బయలుదేరి వెళ్తారు

# జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈనెల 10వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ రద్దు

## 1100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు, స్థితి తెలుసుకోవచ్చు అధికారిక వెబ్‌సైట్ ఎవవనశీయుఎఖుజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు, అర్జీ స్థితి తెలుసుకోవచ్చు-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 9 నంది పత్రిక:** ఏలూరు జిల్లాలో ఈనెల 10వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల పర్యటన సందర్భంగా ఈనెల 10వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనలో జిల్లా స్థాయి అధికారులందరూ పాల్గొంటున్న సందర్భంగా ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ రద్దు చేయడం జరిగిందని, జిల్లాలో మిగిలిన మండల, డివిజన్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయన్నారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనశీయుఎ.ఖుజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం://ఎవవనశీయుఎ.ఖుజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చన్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం...







## సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం గీత మందిర్ సెంటర్ వద్ద ఉన్న శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహించిన ఆషాఢ మాస సారె కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సత్యసాయి కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, మహిళలతో కలిసి సారె కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలను పరిరక్షిస్తూ, వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు కుటుంబాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. భక్తి, సేవ, మానవత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.

నందిగామ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, కూటమి నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఏపి భూపరిపాలన ప్రధాన కమీషనరు మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలసి,

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్



**ఏలూరు/ కలిదిండి, బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** కలిదిండి మండలం కలిదిండి తహశీల్దారు కార్యాలయం వద్ద ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చిన ఏపి భూపరిపాలన ప్రధాన కమీషనరు మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి జి.జయలక్ష్మి ని మర్యాద పూర్వకంగా కలసి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ పూలమొక్కలను అందజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపి భూపరిపాలన జాయింటు కార్యదర్శి జె.వి.మురళీ, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, విజిలెన్సు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.



## ఎయిరిండియా విమానం టర్బులెన్స్ ఘటన: పైలట్‌కు డోప్ టెస్టులో పాజిటివ్!

ఇటీవలే థాయ్ లాండ్ లోని పుకెట్ నుంచి ఢిల్లీ వస్తుండగా గాల్లో భారీ కుదుపులకు (ఎయిర్ టర్బులెన్స్) లోనైన ఎయిరిండియా విమాన ఘటనలో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదం తర్వాత విమాన కెప్టెన్‌కు నిర్వహించిన డోప్ టెస్టులో ఆయన పాజిటివ్‌గా తేలినట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఏవియేషన్ వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ పరిణామంతో అధికారులు ఆ పైలట్‌ను తాత్కాలికంగా విధుల నుంచి తప్పించారు.

**ఏం జరిగిందంటే..** ఆగస్టు 4న పుకెట్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిరిండియా విమానం గాల్లో తీవ్రమైన కుదుపులకు లోనైంది. ఈ ఘటనలో విమానం ఒక్కసారిగా 300 అడుగుల కిందకు పడిపోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో నలుగురు క్యాబిన్ సిబ్బందితో సహా మొత్తం 17 మంది గాయపడ్డారు. దీనిని అధికారులు ఒక ప్రమాదంగా వర్గీకరించి దర్యాప్తు ప్రారంభించారు.విమానం ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ూూ×దీ) ఆదేశాల మేరకు పైలట్‌లకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొదట జరిపిన బ్రీత్ ఎనలైజర్ టెస్టులో నెగెటివ్ వచ్చినప్పటికీ, రక్తం, మూత్ర నమూనాలను పరీక్షించగా 30 ఏళ్ల వయసున్న కెప్టెన్ శరీరంలో సైకోయాక్టివ్ పదార్థాలు ఉన్నట్లు ప్రాథమికంగా తేలిందని సమాచారం. ఫలితాలను నిర్ధారించుకునేందుకు శాంపిల్స్‌ను సర్టిఫైడ్ ల్యాబ్‌కు పంపించారు. అవసరమైతే హెయిర్ శాంపిల్స్ కూడా తీసుకునే అవకాశం ఉంది.

**ఎయిరిండియా, నిపుణుల స్పందన**

ఈ వ్యవహారంపై ఎయిరిండియా స్పందిస్తూ, ప్రొటోకాల్స్ ప్రకారం పైలట్‌కు పోస్ట్–ఫ్లైట్ స్క్రీనింగ్ నిర్వహించిన విషయం వాస్తవమేనని, అయితే పరీక్షా ఫలితాలను తమతో ఇంకా పంచుకోలేదని తెలిపింది. కాబట్టి ఈ అంశంపై తాము ఇప్పుడే వ్యాఖ్యానించలేమని పేర్కొంది. తాము సాధారణంగానే సిబ్బందికి క్రమం తప్పకుండా డ్రగ్ టెస్టులు నిర్వహిస్తామని, దర్యాప్తు సంస్థలకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని స్పష్టం చేసింది.

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ప్రతినిధి, కెప్టెన్ సీ.ఎస్. రణధావా మాట్లాడుతూ, కొన్ని రకాల డ్రగ్స్ శరీరంలో 3 నుంచి 6 నెలల వరకు ఉండే అవకాశం ఉందన్నారు. కొన్నిసార్లు నొప్పి నివారణ మందుల్లో ఉండే మార్ఫిన్ వంటి వాటి వల్ల కూడా ఫలితం పాజిటివ్ రావొచ్చని తెలిపారు. అయితే, ఒకవేళ కొకైన్ లేదా గంజాయి వంటివి నెలల క్రితం తీసుకున్నట్లు తేలితే, ఆ పైలట్ అప్పటి నుంచి నడిపిన అన్ని విమానాల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బుకు 5అవార్డ్స్ రావడం హర్షనీయం





**పిచ్చల మల్లేశ్వర్ రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు**

**రోటరీ క్లబ్ ను మరిన్ని సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతదే**

**ఫాస్ట్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి**

**,ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు అన్ని రంగాల్లో ముందు ఉంది**

**పాస్ట్ ప్రెసిడెంట్ ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్**

**2005 2006 లో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు 5అవార్డు రావడం చాలా సంతోషం**

**రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ**

**రోటరీ క్లబ్ కార్యదర్శి బైసాని రవి ప్రకాష్**


**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు 2005- 2006, సంవత్సరానికి గాను 5ప్రముఖ అవార్డ్స్ రావడం హర్షినియమని ఆళ్లగడ్డ రోటి క్లబ్ అధ్యక్షులు పిచ్చుల మల్లేశ్వర్ రెడ్డి అన్నారు ఆదివారం నాడు పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా రోటరీ క్లబ్ ఆనవాయితీ ప్రకారం ప్రార్థన గీతం క్లబ్బు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల గోవాలో జరిగిన కార్యక్రమంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు కు 5అవార్డ్స్ రావడం పట్ల ప్రతి ఒక్కళ్ళు ప్రశంసించారని ఆయన తెలిపారు. ఈ అవార్డుసును గోవాలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ తరపున అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు అవార్డ్స్ అందుకున్నారని ఆయన తెలిపారు. 1)రోటరీ సర్వీసెస్ లో భాగంగా అవార్డు రావడం ఈ అవార్డును దేవిశెట్టి హరీష్ బాబు అందుకోవడం మంచి పరిణామం అన్నారు. అలాగే 2పబ్లిక్ ఇమేజ్3 ఎడ్యుకేషన్ స్టూడెంట్ వెల్ఫేర్4 కమ్యూనిటీ సర్వీసెస్5 నేషనల్ బుల్డర్ అవార్డు వచ్చాయి అన్నారు. మున్ముందు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అన్ని రంగాల్లో ఇంకా ప్రపంచవ్యాప్తంగా పేరు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు, అనంతరం పోలేపల్లి సత్యనారాయణ సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్ మాట్లాడుతూ తమహాయంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు 5 అవార్డులు రావడం అందరూ భాగస్వాములై కలిసి పనిచేసినందుకే ఈ అవార్డులు వచ్చాయని అలాగే రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి దాదాపుగా 2,60,000 వేల రూపాయలు బహుమతులు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అధ్యక్ష కార్యదర్శులు కూడా మన ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ను అనంత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు వారన్నారు ఐదు అవార్డు రావడం పట్ల రోటరీ క్లబ్ కుటుంబ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు, పాస్ట్ ప్రెసిడెంట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ రోటరీ క్లబ్ కు యువత ముందుకు వచ్చి ఇంకా మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆళ్లగడ్డ క్లబ్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తెప్పించే బాధ్యత యువత పైన ఉందని ఆయన అన్నారు. మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నాడు రోటరీ క్లబ్ చేసిన కార్యక్రమాల గురించి తెలుపుతూ వాటిని స్ఫూర్తిగా తీసుకుంటూ నేడు అలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని అందుకు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు ఆళ్లగడ్డ క్లబ్ కు ఐదు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం పరుస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులు రివార్డులు రావాలని ఆయన కోరారు. మాజీ క్లబ్బు ప్రధాన కార్యదర్శి రత్నరాజు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయమని పెద్దల సహకారంతో క్లబ్ ను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు, అనంతరం రోటరీ క్లబ్ లక్కీ డిప్పు డ్రా తీయగా మాజీ అధ్యక్షులు టీఎస్ సత్యనారాయణకు బహుమతి లభించింది, ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్ వై పాపిరెడ్డి క్లబ్బు సీనియర్లు బ్యాంకు బాలిరెడ్డి మాటీవీ ప్రసాద్ నిచ్చెన మెట్ల రామయ్య సోముల శేఖర్ రెడ్డి శివ చంద్రారెడ్డి ,బండారు దస్తగిరి బచ్చాపురం అన్నెం శేఖర్ రెడ్డి ,సుబ్బరామయ్య పాల్గొన్నారు,

# మెడికో ప్రియాంక మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు

**బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సాయం**

**జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడిన సీఎం**

**కేసు దర్యాప్తు అంశాలను వివరించిన అధికారులు**



**అమరావతి బ్యూరో చీఫ్, ఆగస్టు 9 నంది పత్రిక** రాజమండ్రిలో ఈ నెల 3వ తేదీన యువకులు కారుతో ఢీ కొట్టిన ఘటనలో మెడికో ప్రియాంక ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నాటి ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి చెందిందనే వార్త తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న ఒక వైద్య విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని సీఎం సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రియాంక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై జిల్లా అధికారులతో గతంలోనే ఓసారి జిల్లా అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి... ఆదివారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో మరోసారి సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రియాంక మృతికి కారణమైన నిందితులు ఇప్పటికే అరెస్టై జైల్లో ఉన్నారని ఎస్పీ వివరించగా.... నిర్లక్ష్యంతో నిండు ప్రాణం తీసిన వారిపై కఠిన సెక్షన్లతో శిక్షలు పడేలా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రియాంకకు ప్రమాదం జరిగిన అనంతరం రాజమండ్రిలో చికిత్స అందించడం, తరువాత కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించిన విషయాన్ని అధికారులు వివరించారు. బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సాయం అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా బాధిత కుటుంబానికి ఇతరత్రా అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని సీఎం తెలిపారు.

# చలనచిత్ర పరిశ్రమ కార్మికులందరికీ ఇల్ల స్థలాలు ఇవ్వాలి.

**తోరం రాజా.. ఏపీ సినీ వర్కర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు.**



**విజయవాడ బ్యూరో చీఫ్ ఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ఫిల్మ్ & టివి వర్కర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ఆదివారం నాడు ఏపి.యన్.జి.ఓ. కార్యాలయం నందు పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోసైటి అధ్యక్షులు తోరం రాజా మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ పై అనేక మంది నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ రాష్ట్రంలో పని చేస్తూ ఉన్నామని, తామందరం కలసి సమైక్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం, కో ఆపరేటివ్ యాక్ట్ ప్రకారం హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని సభ్యులు అందరికీ స్వంత గృహ స్థలం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ముందుకు వచ్చి కార్మికులు సంక్షేమం శ్రేయాస్సు దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నూతన పాలకమండలిని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రముఖ హీరో,శాసన సభ్యులు బాలకృష్ణ నిబద్ధత కు నిదర్శనమని తోరం రాజా కోనియాడారు. త్వరలో వీరికి వినతిపత్రం సమర్పిస్తామని తెలియజేశారు. అలాగే ముఖ్యంగా కార్మికులకు స్వంత గృహ స్థలం అందించాలని, స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్స్ ఏర్పాటుకు త్వరిత గతిన కార్యాచరణ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు కొండపల్లి అప్పారావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి తీసుకుంటున్న గొప్ప నిర్ణయాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో షూటింగ్స్ సంబంధించి సింగిల్ విండో పర్మిషన్స్ విధానాన్ని వెంటనే అమలు యఫ్.డి.సి. ప్రకటించడం అభినందనియమని బోర్డు ఆఫ్ డైరెక్టర్ బోను వెంకటరావు అన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి శ్రీమతి ముళ్లపూడి రాధ, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ శ్రీమతి చుండూరు సుర్యకుమారి, పిళ్లా ప్రసాద్, గిద్దా శ్రీనివాస్ నాయుడు, శాంబోలు హరనాథ్, ఇంటూరి మల్లికార్జున చౌదరి, శ్రీమతి జె. సరోజినీ, శ్రీమతి షహనాజ్, శ్రీమతి పిల్లి అనంత లక్ష్మి, చందవోలు బ్రాహ్మణయ్య, బోజ్జా గురవయ్య, సురభి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అమలు చేస్తున్న సంస్కరణలతో రాష్ట్రాభివృద్ధికి దోహదం





**గంగవరం మండలం జగ్గంపాలెంలో ఇంటింటికీ తెలుగుదేశం**

**రెండేళ్ల ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిపై ప్రచారం చేసిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 9 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం మండలం జగ్గంపాలెం గ్రామంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి సౌజన్యంలో రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమెకు ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె కూటమి శ్రేణులతో కలసి పండగ వాతావరణంలో గ్రామంలో ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథకాల పై క్షుణ్ణంగా వివరించారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభాల్లోకి నెట్టేందిదన్నారు. అలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై చైతన్యం చేశారు. గత పాలకులు రాష్ట్రాన్ని రాజధాని లేని విధంగా తయారు చేసి దిక్కు ముక్కు లేని రాష్ట్రంగా చేశారన్నారు. అలా మూడు ముక్కలాట లతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తే అమరావతి రాజధానిగా చట్టం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే దేశం గర్వించేలా అమరావతిని ఎకనామిక్ రీజియన్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతమన్నారు. గతంలో రైతుల పాసు పుస్తకాల పై జగన్ రెడ్డి ఫోటో ఉండటం , ప్రభుత్వ భూముల విషయంలో కూడా అనాలోచిత ఏకపక్ష నిర్ణయాలుతో రైతులను తీవ్ర క్షోభకు గురిచేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు . పారదర్శకంగా ప్రతీ గ్రామానికి కావలసిన సదుపాయాలు కల్పించే యోచనలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే మేనిఫెస్టోలో ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు పేర్కొన్నారు. 269 అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేసి రూ;5/- లకే భోజనం అందిస్తున్న చరిత్ర మన కూటమి ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి లక్షలాది మంది కడుపు కొట్టినట్లు పేర్కొన్నారు. అలాంటి విధానాన్ని స్వస్తి చెప్పి లక్షలాది మందికి ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం మనదే అన్నారు. గృహిణులకు సంవత్సరానికి దీపం పథకం ద్వారా 3 గ్యాస్ సిలిండర్ లు రాయితీల పై అందిస్తున్నట్లు చైతన్యం చేశారు. గత ప్రభుత్వం అమ్మవడి పథకం పేరుతో ఒక ఇంట్లో చదువుకునే అందరికీ అమలు చేస్తామన్న జగన్ కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు తల్లికి వందనం పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో విద్యార్థులకు అందించే బ్యాగ్ లలో జగన్ రెడ్డి ఫోటోలు ఉంటే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అలాంటి వేమీలేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోలతో వాటిని సక్రమంగా అందిస్తున్నట్లు పూర్తి నాణ్యతతో కూడిన విధంగా అందిస్తున్నామన్నారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు షూస్ కాస్మొటిక్ వస్తువులు ఇలా అనేకమైన వాటిని విద్యార్థులకు అందిస్తున్న ప్రభుత్వం మనదే అన్నారు. చేనేతలకు, నాయి బ్రాహ్మణులకు ఉచితం విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతన్న కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, వగైరా అవసరమైన ఎరువులు సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అంద జేస్తున్నామన్నారు. అలాగే రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ మొత్తంలో విడతల వారీగా నిధులు వారి బ్యాంకు ఖాతాలకు జమచేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇవే కాకుండా అభివృద్ధిని కూడా పారదర్శకంగా అత్యంత వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్న విధానాలపై ఇంటింటికీ వెళ్లి చైతన్యం చేశారు. అలాగే సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి ఆయా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ సేవలో భాగంగా రూ;15000/- లు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారు కూడా పథకాలకు దూరం కాకుండా ఆయా శాఖల అధికారులు అర్హులైన వారి జాబితా సిద్ధంచేసి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఇప్పటికే 5 లక్షల గృహాలు పేదలకుఅందించామన్నారు. మత్స్య కారుల సేవలో భాగంగా ఏటారూ;20,000/- లు అందిస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రాయితీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 31 లక్షల ప్రయాణాలు కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే ఆయా పథకాల్లో ఎక్కడ ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అమలు చేసే బాధ్యతను తీసుకున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలు సమస్యలపై ఆమెకు వినతులు రాగా స్పందించిన ఆమె ఆయా శాఖల అధికార యంత్రాంగానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షులు పాము అర్జున్,ప్రధాన కార్యదర్శి కనిగిరి సుభాష్ , క్లస్టర్ ఇంచార్జీ దుమ్ముల భాను ప్రసాద్, రాష్ట్ర రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మాజీ సర్పంచ్ కోసు బుల్లియమ్మ, ప్రతినిధి ముచ్చకర్ల శివ, బేకం సురేష్, కె పోసమ్మ, కారం సురేష్ బాబుపలువురు కూటమి నేతలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# చంద్రుడి వైపు ప్రయాణం

## ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విజయగాథ

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, దవళేశ్వరం అనే చిన్న పట్టణం నుంచి ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రపంచ అంతరిక్ష కార్యక్రమంలో కీలక పాత్ర పోషించబోతోందంటే అది కేవలం ఆమె వ్యక్తిగత సాధనే కాదు, భారతదేశ గ్రామీణ ప్రతిభకు దక్కిన అతి పెద్ద గుర్తింపు. పదవ తరగతి చదువుతున్న కందుల జెనీన్, ప్రపంచంలోనే తొలి ఆల్-గర్ల్స్ గ్లోబల్ లూనార్ క్యూబ్‌శాట్ మిషన్ అయిన 'మిషన్ శక్తిశాట్'లో భాగం కానున్నారు. 108 దేశాల నుంచి ఎంపికైన విద్యార్థినులలో భారత్ నుంచి 20 మంది ఎంపిక కాగా, ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థిని జెనీన్. ఆమె ఆగస్టు 23 నుంచి 31 వరకు ఢిల్లీలో జరిగే ఎనిమిది రోజుల వర్క్‌షాప్‌లో పాల్గొని, అక్టోబర్ 11న శ్రీహరికోట నుంచి రోదసిలోకి ప్రయోగించే ఈ ఉపగ్రహ రూపకల్పనలో సహకరించనున్నారు. ఈ ఎంపికలో జెనీన్ తల్లిదండ్రుల భావోద్వేగాలు, విద్యార్థిని ఆమె తీవ్రతను అర్థం చేసుకోవడానికి ఆధారంగా నిలుస్తాయి. వృత్తి రీత్యా కార్పెంటర్ అయిన ఆమె తండ్రి శీను, తాము పెద్దగా చదువుకోలేదని, కానీ కూతురు ఎంచుకున్న దిశలో పూర్తిగా సహకరించాలని అంటారు. ఎంపికలో భాగంగా జరిగిన ఇంటర్వ్యూ ఇంగ్లీషులో ఉండటంతో ఆమె తల్లి అరుణ ఆందోళన చెందారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, ఇంగ్లీషు మాధ్యమంలోని ప్రశ్నలకు ఎలా సమాధానం చెబుతుందో అనే ఆందోళన తనను వెంటాడిందని ఆమె చెప్పడం, భారతీయ గ్రామీణ విద్యా విధానంలోని భాషా అవరోధాన్ని స్పష్టంగా చూపిస్తుంది. అయితే, జెనీన్ ఈ అవరోధాన్ని అధిగమించి ప్రపంచ శాస్త్రవేత్తల ముందు తన ప్రతిభను నిరూపించుకుంది. మిషన్ శక్తిశాట్ కేవలం ఒక ఉపగ్రహ ప్రాజెక్ట్ కాదు. ఇది ఒక సామాజిక విప్లవం. గణాంకాల ప్రకారం, భారతదేశంలో స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) రంగాలలో మహిళల భాగస్వామ్యం కేవలం 14-15 శాతం మాత్రమే. ఈ నేపథ్యంలో, 108 దేశాల బాలికలు కలిసి ఒక క్యూబ్‌శాట్ రూపొందించి దాన్ని చంద్రుడి వైపు ప్రయోగించడం అనేది అంతరిక్ష రంగంలో లింగ అసమానతను ఛేదించే ఓ చారిత్రాత్మక అడుగు. అంతేకాదు, ఈ మిషన్ ఇస్రో సాధించిన చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 వంటి అద్భుత విజయాలకు ఒక చిన్న ఊతంగా మారుతుంది. అయితే, ఈ కథనం మనకు మరో కీలకమైన ప్రశ్నను సంధిస్తుంది. జెనీన్ చదువుతున్నది ప్రభుత్వ పాఠశాల. ఆమెకు 21 మాడ్యూల్స్, 550 పాఠాలతో కూడిన ఆన్‌లైన్ కోర్సును పూర్తి చేసి, అదే సమయంలో పదవ తరగతి పరీక్షల ఒత్తిడిని అధిగమించాల్సి వచ్చింది. ఇవన్నీ చేస్తూనే ఆమె ఒక్కో వీడియోను రెండు, మూడు సార్లు చూసి, నోట్స్ తీసుకుని అనుమానాలను నివృత్తి చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ వంటి కార్యక్రమాలు ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాలు, కాన్సెప్ట్ స్పష్టతలో ప్రైవేట్ పాఠశాలల కంటే భారీ వ్యత్యాసం ఉంది. ఇలాంటి వాతావరణంలో జెనీన్ సాధించిన విజయం ఒక అద్భుతమే అయినా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించినట్లుగా కేవలం శుభాకాంక్షలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రతిభకు ఇంగ్లీషు మాధ్యమం, శాస్త్రీయ శిక్షణలో మరిన్ని వనరులు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

# హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్



ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ గాలికి వదిలేసిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఉచిత బస్సు హామీ తప్ప ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. సిపిఐ జనచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మల్లవరం, మధిర , మడుపల్లి గ్రామాలలో యాత్ర నిర్వహించారు. పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో హేమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు కాలేదని, రుణమాఫీ అసంపూర్తిగానే జరిగిందన్నారు. పంటల బీమా, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం సహా పలు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడుతుండటంతో రసాయనిక ఎరువుల కొరత ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. ప్రజలు ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగాలన్నారు. జంతర్ మంతర్ లో యువత సాగించిన పోరాటం మోడీకి షాక్ ఇవ్వడమే కాక భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందిలే అన్న నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తున్న మోడీ ఇప్పటికైనా యువతను వేధించడం మానుకోవాలన్నారు. ఎన్నో ఆశలతో నీట్ పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో మోడీ సర్కార్ చెలగాటమాడు తుందని హేమలతారావు ఆరోపించారు. మోడీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేవలం మతం పేరుతో ప్రజలను విభజించి లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఉన్మాదం తలకెక్కి ఉద్యోగ కార్మిక వర్గాలలోను మత వివక్షతో ఇబ్బందులు పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల జమ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం సహా ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపుతూ ప్రజలను బతకలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై మార్పు దిశగా ఆలోచన చేయాలని లేని పక్షంలో దేశ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందన్నారు. మార్పు అత్యంత వేగంగా జరగాలని సిపిఐ కోరుతుందని ఆ దిశగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని హేమంతరావు తెలిపారు. మల్లవరం, మడిపల్లి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరులు ఊట్ల సాంబయ్య, మందడపు నాగేశ్వరరావు, మచ్చా హనుమంతరావు స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రరాబాబు, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, బెజవాడ రవి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, ఎం ఏ రహీం, యంగల ఆనందరావు, ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ పగిళ్ల వీరభద్రం, తాటి నిర్మల, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆగస్టు 10న జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా

ఆగస్టు 10న సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గురిజాల శ్రీధర్ మాట్లాడు తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు.ఎందరో పోరాటయోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని



విదేశీ సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాలేజీ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లాలోని వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, సన్నకారు, చిన్నకా రు రైతులు, సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ ం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్‌తో పాటు నర్సిం గాపూర్ గ్రామానికి చెందిన
ఉపాధి హామీ కూలీలు మంజుల, గండి అనూష, ఎలిగేటి మమత, పినకాటి కిష్టయ్య, బొజ్జ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# మైలర్ దేవ్ పల్లి డివిజన్ లో ఘనంగా బోనాల వేడుకలు



తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి డివిజన్ లోని, కాటేదాన్, బుద్వేలు, మదుబన్ కాలనీ, పద్మ సాలిపురం,పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మైలర్ దేవ్ పల్లి పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## విదేశీ జీతంపై అపోహలు.. ఖర్చుల లెక్క చెప్పిన ఎన్నారై!

విదేశాల్లో ఉద్యోగం, లక్షల్లో జీతం అనగానే చాలామందికి ఎన్నో అంచనాలు ఉంటాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో లక్ష డాలర్ల వార్షిక వేతనం అందుకుంటే చాలు, అతడు "కోటీశ్వరుడు" అయిపోయాడని బంధుమిత్రులు భావిస్తుంటారు. అయితే, ఈ అంచనాల్లో ఎంత వాస్తవం ఉందనే విషయంపై ఆస్ట్రేలియాలో నివసిస్తున్న కరణ్ సింగ్ గిల్ అనే ప్రవాస భారతీయుడు ఒక వీడియో ద్వారా స్పష్టత ఇచ్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆయన పంచుకున్న ఈ వీడియో, విదేశీ సంపాదన వెనుక ఉన్న వాస్తవ ఆర్థిక పరిస్థితులను కళ్లకు కట్టింది. తాను ఆస్ట్రేలియాలో ఏడాదికి లక్ష డాలర్లు సంపాదిస్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పినప్పుడు, వారు వెంటనే దాన్ని భారత కరెన్సీలోకి మార్చి (సుమారు 67 లక్షల రూపాయలు) తాను సంపన్నుడినని ప్రకటించారని గిల్ తెలిపారు. అయితే, ఈ లెక్క ఎంత తప్పుదో ఆయన వివరించారు. "ఆ 67 లక్షల రూపాయలు ఇండియాలో కాదు, ఆస్ట్రేలియాలోనే ఖర్చు అవుతాయి. కాబట్టి అక్కడి జీవన వ్యయాలతోనే దాన్ని పోల్చాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**ఖర్చుల లెక్క ఇదే..** గిల్ తన లక్ష డాలర్ల జీతంలో ఖర్చులు ఎలా పోతాయో ఉదాహరణగా వివరించారు: పన్నులు: వార్షిక జీతం 100,000 డాలర్లలో పన్నులు, మెడికేర్ లెవీ కింద సుమారు 22,788 డాలర్లు పోతాయి. దీంతో చేతికి వచ్చేది దాదాపు 77,000 డాలర్లు.

ఇంటి అద్దె: ఆస్ట్రేలియాలో సగటున వారానికి 500 డాలర్లు అద్దె చెల్లించాల్సి వస్తే, ఏడాదికి 26,000 డాలర్లు అవుతుంది. దీంతో మిగిలేది 51,000 డాలర్లు.

ఇతర ఖర్చులు: నిత్యావసరాలు, రవాణా, విద్యుత్, ఫోన్ బిల్లులు, బీమా వంటి వాటికి మరో 20,000 డాలర్లు ఖర్చవుతుంది. ఈ లెక్కన, అన్ని ఖర్చులు పోగా ఏడాదికి మిగిలేది సుమారు 31,000 డాలర్లు మాత్రమేనని గిల్ పేర్కొన్నారు. విదేశాల నుంచి భారత్‌కు పంపే డబ్బుకు మాత్రమే కరెన్సీ మార్పిడి విలువ వర్తిస్తుందని, స్థానికంగా చేసే ఖర్చులకు కాదని ఆయన నొక్కి చెప్పారు. "ఆస్ట్రేలియాలో ఒక కాఫీకి 5 డాలర్లు (సుమారు రూ.355), హెయిర్‌కట్‌కు 40 డాలర్లు (సుమారు రూ.2,700) అవుతాయి. ఈ ఖర్చులను అక్కడి కరెన్సీలోనే చూడాలి" అని అన్నారు. "ఒకే జీతం, వేరే దేశం, పూర్తిగా భిన్నమైన లెక్కలు ఉంటాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

# జగద్గిరిగుట్టలో ఘనంగా ఆషాఢ మాస బోనాలు





ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్టలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను స్థానికులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించగా.. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను నెత్తిన ఎత్తుకుని అమ్మవారి ఆలయాలకు తరలివచ్చారు. ఆషాఢ మాసం ప్రారంభం నుంచి తెలంగాణ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో జగద్గిరిగుట్టలోనూ పండుగ సందడి నెలకొంది. ఉదయం నుంచే ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. మహిళలు నూతన వస్త్రధారణతో, సంప్రదాయ పద్ధతిలో బోనాలను సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. బోనం అంటే కేవలం నైవేద్యం మాత్రమే కాకుండా.. తెలంగాణ ప్రజల ఆత్మీయ భక్తి, గ్రామీణ జీవన విధానం, తరతరాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా భావిస్తారు.

### ప్రత్యేక పూజలు.. భక్తుల సందడి

బోనాల సందర్భంగా ఆయా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, హారతులు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి కృపతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు ప్రార్థించారు.

### తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం

తెలంగాణ బోనాల పండుగకు ప్రత్యేకమైన చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. మహిళలు నెత్తిన బోనం పెట్టుకుని అమ్మవారికి సమర్పించడం ఈ పండుగలో ప్రధాన ఆకర్షణ. బోనం తయారీలో అన్నం, పాలు, బెల్లం తదితరాలను ఉపయోగించి దానిని పసుపు, కుంకుమ, వేప ఆకులు, పూలతో అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనం తెలంగాణ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. బోనాల సందర్భంగా నిర్వహించే పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, మహిళల కోలాటాలు తదితర సంప్రదాయ కార్యక్రమాలు పండుగకు మరింత శోభను తీసుకొచ్చాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సాహంగా పాల్గొనడంతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

### తరతరాలకు స్ఫూర్తిగా సంప్రదాయాలు

ఆధునిక జీవన విధానంలోనూ తెలంగాణ ప్రజలు తమ మూలాలను, సంప్రదాయాలను మరిచిపోకుండా బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం విశేషం. ముఖ్యంగా యువత, చిన్నారులు సైతం బోనాల వేడుకల్లో పాల్గొంటూ తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను తెలుసుకుంటున్నారు. పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. జగద్గిరిగుట్టలో జరిగిన ఆషాఢ బోనాల వేడుకలు తెలంగాణ ప్రజల భక్తి, ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచాయి. భక్తుల జయజయధ్వానాలు, డప్పు చప్పుళ్లు, అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు పేర్కొన్నారు.




# సాయి సుదర్శన్‌కు గాయం..

శ్రీలంకతో త్వరలో ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు భారత జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. యువ బ్యాటర్ సాయి సుదర్శన్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు.

నంది పత్రిక
సోమవారం 10 - 08 -2026

## ఎరువుల ధరలు తగ్గించకపోతే ఉద్యమం
## సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా

-హామీల అమలకు ప్రజా చైతన్య యాత్ర ఆళ్లపల్లిలో భారీ బైక్ ర్యాలీ





కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, వెంటనే ధరలు తగ్గించి సరిపడా ఎరువులు సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు.ఆదివారం ఆళ్లపల్లి మండలంలో సిపిఐ "ప్రజా చైతన్య యాత్ర" 4వ రోజు కార్యక్రమంలో భాగంగా రాయపాడు నుండి ఆళ్లపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల ధరలు ఆకాశంలో,పంట ధరలు భూమిలో ఉన్నాయి అని కేంద్రాన్ని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం,అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు,మహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలన్నారు.ఆళ్లపల్లి మండలంలో పోడు భూములకు పట్టాలు,పెద వెంకటాపురానికి 3 ఫేస్ కరెంటు,ఆళ్లపల్లి–అనిశెట్టిపల్లి డబల్ రోడ్డు,మామకన్ను–బట్టుపల్లి బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో రైతు సంఘం నేతలు ముత్యాల విశ్వనాథం,నరాటి ప్రసాద్, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి,రేసు ఎల్లయ్య,వర్క అజిత్,భూక్య శ్రీనివాస్,నిమ్మల రాంబాబు,ధనలక్ష్మి, సర్పంచ్ వజ్జ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కిషోర్‌రెడ్డి



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కో–ఆర్డినేషన్ వైస్ చైర్మన్ శ్రీ బొంగునూరి కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. పోచంపల్లి, బౌరంపేట్, సూరారం రాజీవ్‌గాంధీనగర్, సాయిబాబానగర్, సూరారం కాలనీ, బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీ, బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీ, గండిమైసమ్మ శ్రీరామ్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడిన బోనాల పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేలా బోనాల వంటి పండుగలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. బోనాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద భక్తి శ్రద్ధలతో పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, మహిళల బోనాల ఊరేగింపులతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, సాధు యాదవ్, శ్రీశైలం యాదవ్, మహేందర్‌రెడ్డి, అమర్ పటేల్, పద్మారావు, కిరణ్, కృష్ణ, మహేష్ తదితరులతో పాటు టీమ్ బీకేఆర్ సభ్యులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం





ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. జిల్లాకు విచ్చేసిన మంత్రి సీతక్కకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కొమ్ము డాన్స్‌లతో ఆదివాసీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు ఆదివాసీ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా అశ్వారావుపేట ప్రధాన కూడలికి చేరుకున్నారు. అశ్వారావుపేట ప్రధాన కూడలిలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయి ఉందన్నారు. అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆదివాసీ జేఏసీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఆదివాసీల పోరాట చరిత్ర ఎంతో గొప్పదని మంత్రి తెలిపారు . కాకతీయుల పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క–సారలమ్మ చేసిన పోరాటం నుంచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు, నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చేసిన పోరాటాల వరకు ఆదివాసీలు తమ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి అన్నారు. ఏ కులానికీ, ఏ ప్రాంత ప్రజలకూ వ్యతిరేకంగా ఆదివాసీలు లేరని, తమకు న్యాయంగా రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని స్పష్టం చేశారు. అడవిపై హక్కులు, భూమిపై హక్కులు, విద్య, ఉపాధి, గృహాలు తదితర ప్రాథమిక అవసరాలు ఆదివాసీలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల నుంచి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను అధికారులు గౌరవంగా చూడాలని మంత్రి సూచించారు. పేదలు, చదువు లేని వారు తమ సమస్యలతో వచ్చినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు .ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, రోడ్లు–భవనాల శాఖల ద్వారా నియోజకవర్గానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కొమరం భీమ్ "జల్, జంగల్, జమీన్" నినాదంతో పోరాటం చేశారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన అంశాలుగా నిలిచాయని తెలిపారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ బిడ్డలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, గోత్రాలు, జీవన విధానమే వారి అస్థిత్వమని మంత్రి సీతక్క అన్నారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తమ మూలాలను, మాతృభాషను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని సూచించారు. మన భాష, మన వేషం, మన సంస్కృతి, మన సంప్రదాయాలే మన గుర్తింపు. వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి అని మంత్రి పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివాసీ సమాజ విద్యాభివృద్ధికి కృషి. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధి పెంపొందించాలనే లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని, ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కొమరం భీమ్ పేరుతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష ఉందన్నారు. ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం భావితరాలకు తెలిసేలా మ్యూజియం,గిరిజన విద్యా వికాశం భవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన సహకారం అందించాలని మంత్రి సీతక్కను కోరారు. ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత : కలెక్టర్ అంకిత్ జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కొమరం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్క–సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు,ఆదివాసీ జేఏసీ నాయకులు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, కొండరెడ్డి, నాయకపోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com